
తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
గురువారం
20 జూన్ 2024
సంపుటి : 02
సంచిక : 17
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## కేజ్రీవాల్ కస్టడీ 3 వరకు పొడిగింపు


-వందకోట్లు డిమాండ్ చేసినట్లు ఆధారాలున్నాయన్న ఇడి

న్యూఢిల్లీ,
దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ జ్యుడీషియల్ కస్టడీని కోర్టు జూలై 3 వరకు పొడిగించింది. మద్యం కుంభకోణంలో అరెస్టయిన కేజ్రీవాల్ రెగ్యులర్ బెయిల్ కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు విచారించింది. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయనను కోర్టు

-మిగతా 2 లో

# వ్యవసాయాభివృద్ధికి అండగా నిలవాలి





- బ్యాంకర్లకు సామాజిక, మానవీయ కోణం ఉండాలి
- నిరుపేదలు, మధ్యతరగతి వర్గాలకు రుణాల్లో ముందుండాలి
- బ్యాంకర్ల వార్షిక రుణప్రణాళిక ఆవిష్కరించిన డిప్యూటి సిఎం భట్టి
- హరీష్ రావు వ్యాఖ్యలపై ఆగ్రహం

తరంగాలు-హైదరాబాద్,
దేశంలో తెలంగాణ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో నిర్వహించిన 41వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయాధారిత పరిశ్రమలు, సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ పార్కుల అభివృద్ధికి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అర్బన్, సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాలను క్లస్టర్లుగా విభజించి అభివృద్ధి చేస్తామన్నారు. ధాన్యం, మొక్కజొన్న పంట ఉత్పత్తులకు డిమాండ్ రాబోతుందన్నారు. బ్యాంకర్ల వార్షిక రుణప్రణాళిక ఆవిష్కరించారు. బ్యాంకర్లకు సామాజిక, మానవీయ కోణం ఉండాలన్నారు. పెట్టుబడులకు స్వర్గధామం హైదరాబాద్ అన్నారు. బ్యాంకర్స్ కు పాజిటివ్ దృక్పథం లేకపోతే ఏ రాష్ట్రం అభివృద్ధి

-మిగతా 2 లో



## ఆ ఇద్దరూ మన ప్రగతి రథచక్రాలు

వారిద్దిరి వల్లనే దేశంలో ప్రగతి పరుగు
మన్మోహన్, మోదీలకు ఆదానీ కితాబు

ముంబై, ఇండియా 'అసాధారణ ప్రయాణం' వెనుక మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ , 'హ్యాట్రిక్' ప్రధాని నరేంద్ర మోదీగణనీయమైన కృషి చేశారని భారతదేశ దిగ్గజ వ్యాపారవేత్త, అదానీ గ్రూప్ సంస్థల చైర్మన్ గౌతమ్ అదానీ కొనియాడారు. 1991లో మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు సరళీకరణ విధానం

-మిగతా 2 లో



## నా పదవి కరీంనగర్ ప్రజల భిక్ష

- దేశం కోసం తన అధికారాన్ని ఉపయోగిస్తా
- కరీంనగర్‌లో మంత్రి బండి సంజయ్

తరంగాలు-కరీంనగర్,
తనకు కేంద్ర మంత్రి పదవి రావడం కరీంగనగర్ ప్రజలు పెట్టిన భిక్ష అని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తొలిసారి ఆయన తన సొంతగడ్డ కరీంనగర్ కు వచ్చారు. ఈ సందర్భంగా కరీంనగర్ నేలకు సాష్టంగ ప్రణామం చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. కార్యకర్తల కృషితోనే

-మిగతా 2 లో

## లోక్‌సభ స్పీకర్ పదవిపై తేల్చని బిజెపి




- అంతర్గతంగా పార్టీలో మంత్రుల చర్చ
- డిప్యూటి కోసం పట్టుబడుతున్న ఇండి కూటమి
- మోడీ ఛ్చించిన తరవాతే అభ్యర్థిపై స్పష్టత

తరంగాలు-న్యూఢిల్లీ,
జూలోక్‌సభ స్పీకర్ సీటుపై సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. ఈ సారి ప్రభుత ఏర్పాటుకు కావాల్సిన మేజిక్ ఫిగర్ సీట్లు బీజేపీకి సొంతంగా రాకపోవడంతో? లోక్‌సభ అధ్యక్ష పదవిపై రాజకీయం నడుస్తోంది.సార్వత్రిక ఎన్నికల్లో లోక్‌సభలో బలం పెంచుకున్న విపక్ష పార్టీలు.. ఈసారి స్పీకర్ ఎన్నికపై కన్నేశాయి. తమకు డిప్యూటీ స్పీకర్ పదవి ఇవ్వాలన్న డిమాండ్‌ను తెరపైకి తెస్తున్నాయి. ఒకవేళ అలా ఇవ్వకుంటే, స్పీకర్ ఎన్నిక నిర్వహించాలనే డిమాండ్‌ను గట్టిగా వినిపిస్తున్నాయి. దీంతో దశాబ్దాలుగా ఏకాభిప్రాయంతోనే జరుగుతున్న లోక్‌సభ స్పీకర్ ఎన్నిక సంప్రదాయానికి తెర పడుతుందా? అన్న చర్చ ఊపందుకుంది. ఇక ఈ నేపథ్యంలోనే ఎన్డీయే కూటమి నేతలు భేటీ కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించిన భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి, ముచ్చటగా మూడోసారి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏ

-మిగతా 2 లో



## నీట్ ఆందోళనలకు కాంగ్రెస్ మద్దతు

21న యోగా డే రోజు ఆందోళనలకు కాంగ్రెస్ పిలుపు

న్యూఢిల్లీ,
నీట్ పరీక్ష నిర్వహణలో జరిగిన అక్రమాలపై దేశవ్యాప్తంగా విద్యార్థిసంఘాలు, విపక్షాలు ఆందోళనలు నిర్వహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో జూన్ 21న యోగా డే

-మిగతా 2 లో



## ఇంటర్ పుస్తకాలు అందించకపోవడం శోచనీయం

- కాలేజీలు తెరిచి 19 రోజులైనా శ్రద్ధ లేదు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శలు

తరంగాలు-హైదరాబాద్,
రాష్ట్రంలో జూనియర్ కళాశాలలు ప్రారంభమై 19 రోజులు అవుతున్నా ఇప్పటి వరకూ పాఠ్యపుస్తకాలు అందించకపోవడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు స్పందించారు. ఈ అంశంలో ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఈ మేరకు

-మిగతా 2 లో



## ఓఆర్ఆర్, రీజినల్ రింగ్ రోడ్డు మధ్య రేడియల్ రోడ్లు

- విజయవాడ, హైదరాబాద్ మధ్యన ఆరులేన్ల ఎక్స్‌ప్రెస్ హైవే
- కేంద్రమంత్రి గడ్కరీతో మాట్లాడి తుదిరూపు ఇస్తా
- అధికారులతో సమీక్షించిన మంత్రి కోమటిరెడ్డి

తరంగాలు-హైదరాబాద్,
ఓఆర్ఆర్, రీజినల్ రింగ్ రోడ్డు మధ్య రేడియల్ రోడ్లు నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు. అలాగే విజయవాడ, హైదరాబాద్ మధ్యన ఆరులేన్ల ఎక్స్‌ప్రెస్ హైవే కోసం కేంద్రమంత్రి గడ్కరిని కలుస్తానని అన్నారు. సచివాలయంలో ఆర్అండ్ బీ అధికారులతో మంత్రిసమీక్ష చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. హైదరాబాద్ లో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యను అధిగమించడంపై ప్రధానంగా దృష్టి పెట్టామని అన్నారు. గత ప్రభుత్వం ట్రిపుల్ ఆర్ కు యుటిలిటీ

-మిగతా 2 లో

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# వ్యవసాయాభివృద్ధికి అండగా నిలవాలి

(మొదటి తరువాయి)

చెందదు అన్నారు. నిరుపేదలు, మధ్యతరగతి వర్గాలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకర్లు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంతో తెలంగాణ రూపురేఖలు మారిపోతున్నాయన్నారు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధితో ఈ రాష్ట్రం అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడనుందన్నారు. వ్యవసాయరంగానికి సంబంధించి చెల్లింపుల్లో రాష్ట్ర ప్రభుత్వం రూపాయి కూడా పెండింగ్‌లో పెట్టదన్నారు. ఆయిల్ పామ్ సాగుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల ప్రోత్సాహాలు అందిస్తుందన్నారు. సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమలకు ఎక్కువ రుణాలు ఇవ్వాలని అన్నారు.అత్యధిక జనాభాకు ఉపాధి కల్పించేవన్నారు. బలహీన వర్గాలకు విరివిగా రుణాలు ఇస్తేనే రాష్ట్రం సమగ్ర అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళా సంఘాల ఆర్థిక అభివృద్ధి రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రాష్ట్రంలో మిగులు విద్యుత్తు ఉంది.. రెప్పపాటు కూడా కరెంటు కోతలు లేవన్నారు. రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పరిశ్రమలు వచ్చిన విద్యుత్ సరఫరాకు ఇబ్బంది ఉండదన్నారు. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం కొత్త విద్యుత్ పాలసీని తీసుకురాబోతోందన్నారు. దేశ సంపద అన్ని వర్గాలకు సమానముగా పంచాలనేది రాహుల్ గాంధీ ఆలోచన అన్నారు. ఉమ్మడి కుటుంబం మాదిరిగా జాతి ఐక్యంగా ఉండాలని రాహుల్ గాంధీ విధానమన్నారు. అదే జాతికి ఆయన పిలుపు నిచ్చారన్నారు. దేశ సంపద అందరికి పంచాలని రాహుల్

గాంధీ విధానం అన్నారు. పెట్టుబడి దారులకు పంచడం బీజేపీ విధానమని కీలక వ్యాఖ్యలు చేశారు. బడుగు బలహీన వర్గాలకు సంపదలో వాటా.. అధికారం లో వాటా ఉండాలి అనేది కాంగ్రెస్ విధానమని తెలిపారు. పెద్ద ప్రాజెక్టులు టెక్నికల్ నాలెడ్జి ఉన్న వాళ్ళు కట్టాలన్నారు. వాళ్ళు కాదు నేనే కడతా అని కేసీఆర్ కడితే కాళేశ్వరం కూలిపోయిందన్నారు. పనిలేని వాళ్ళు కొందరు పనికి మాలిన మాటలు మాట్లాడతారి మండిపడ్డారు. పని లేక గాడిద పళ్ళు తోమారు అనే వాళ్ళు.. ఇప్పుడు అదే మాటలు మట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం గురించి నిపుణులు సలహాలు మేరకు పనులు చేస్తామన్నారు. మేము చేసిన అప్పులో.. అప్పుల కోసం కట్టినవే ఎక్కువ అన్నారు. 36 వేల కోట్లు అప్పులకు కట్టిన్నామని తెలిపారు. బడ్జెట్ లో పొందుపరిచిన మేరకు అప్పులు తెస్తున్నారు. కేంద్ర బడ్జెట్ సమావేశాలు ఎప్పుడు అనేది చూస్తున్నామని తెలిపారు. దాని ఆధారంగా బడ్జె పెడతామన్నారు. జగదీశ్ రెడ్డి నే.. జ్యుడీషియల్ విచారణ అడిగారని తెలిపారు. మేము ప్రజాస్వామ్యం నమ్మే వాళ్లుగా? విచారణకు అదేశించామన్నారు. కక్ష సాధింపు కోసం వేసిన కమిషన్ కాదన్నారు. గతంలో విద్యుత్ శాఖ మంత్రిగా చేసిన ఆయనే విచారణ అడిగితే వేశామన్నారు. కమిషన్ ఎవరు ఉండాలని మేము వేసింది కాదు.. మాకు సంబంధం లేదని క్లారిటీ ఇచ్చారు. మేము ఎవరం రోజు వారీ సమీక్ష చేయడం లేదన్నారు. జ్యుడీషియల్ విచారణ తప్పు పెట్టాల్సిన అవసరం ఏముందని తెలిపారు. దిగిపో అనాల్సిన పనేముంది అని మండిపడ్డారు. వెళ్లి వివరాలు ఇవ్వచ్చుగా అన్నారు. ఎందుకు అంత భయపడుతున్నారని తెలిపారు. రుణమాఫీకి కట్టుబడి ఉన్నామని తెలిపారు. రైతు బంధు వేయరు అనే ప్రచారం చేశారు.. కానీ వేసి చూపించామన్నారు. రుణమాఫీ మిలాగా నాలుగు సార్లు చేస్తామని.. అనలేదన్నారు. అందరూ మిలాగే ఉంటారని అనుకోకండి అన్నారు. మేము చెప్పిన మాట ప్రకారం రుణమాఫీ చేస్తామని క్లారిటీ ఇచ్చారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు తమ మొదటి ప్రాధాన్యమని భట్టి విక్రమార్క వివరించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు కు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కౌంటర్ ఇచ్చారు. గత పదేళ్ళ పాలనను హరీష్ రావు మర్చిపోయారా అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన సంఘటనలు చూస్తే కడుపు తరుక్కుపోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో లా అండ్ ఆర్డర్ మా ఫస్ట్ ప్రేయారిటి అన్నారు. అవాంఛనీయ సంఘటనలకు పాల్పడే వ్యక్తులను ఉక్కుపాదంతో అణచివేస్తామన్నారు. ఇదిలావుంటే ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం పెంచాలని నిర్ణయించినట్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశంలో తెలిపారు. ప్రతి జిల్లాలో ఆయిల్ పామ్ పండిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగుకు బ్యాంకర్లు సహకరించాలని కోరారు. వ్యవసాయం, అనుబంధ రంగాలకు బ్యాంకులు రుణాలు పెంచాలని తెలిపారు. దశాబ్దాలుగా రైతే రాజు అంటున్నామని, కానీ బ్యాంకు గణాంకాలు చూస్తే భయం వేస్తోందని పేర్కొన్నారు. బహుళజాతి, ఇన్‌ఫ్రా కంపెనీలకు రూ.వేల కోట్ల రుణాలు ఎలా ఇస్తున్నారని ప్రశ్నించారు. రైతులకు రుణాలు ఇవ్వడానికి మాత్రం బ్యాంకులు వెనకడుగు వేస్తున్నాయన్నారు. పెద్దలకు ఒక న్యాయం.. పేదలకు మరో న్యాయం ఉండకూడదని చెప్పారు. నిబంధనల ప్రకారమే బ్యాంకర్లు వ్యవహరించాలని సూచించారు.

# లోక్‌సభ స్పీకర్ పదవిపై తేల్చని బిజెపి

(మొదటి తరువాయి)

ర్పాటు చేసింది. హ్యాట్రిక్ విజయం సాధించిన నరేంద్ర మోదీ.. మూడోసారి భారతదేశ ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. ఆయనతో పాటు 72 మంది కేంద్రమంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. కేంద్ర మంత్రులకు శాఖల కేటాయింపు సైతం పూర్తి అయ్యింది. దీంతో ఇప్పుడు లోక్‌సభ స్పీకర్ పదవిపై దేశ రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. లోక్‌సభ అధ్యక్ష పదవి ఏ పార్టీకి చెందిన వ్యక్తికి దక్కుతుందోనన్న ఆసక్తి అందరిలోనూ నెలకొంది.స్పీకర్, డిప్యూటీ స్పీకర్ విషయంలో ఎన్డీయే పక్షాలతో పాటు విపక్షాల్లోనూ ఏకాభిప్రాయం సాధించేలా ఎలా కసరతు సాగించాలనే దానిపై మంత్రులు చర్చించారు. అలాగే డిప్యూటీ స్పీకర్ కావాలంటున్న విపక్షకూటమి డిమాండ్‌ను ప్రధాని మోదీకే వదిలేశారు. మోడీతో చర్చించిన తరవాతనే స్పీకర్, డిప్యూటీ స్పీకర్

ఎవరన్నదానిపై క్లారిటీకి రానున్నట్లుగా తెలుస్తోంది. ఇక లోక్‌సభ స్పీకర్ ఎన్నిక విషయంలో ఏకాభిప్రాయం కోసం ఎన్‌డిఎ గట్టిగానే ప్రయత్నిస్తోంది. విపక్షాలను ఒకతాటిపైకి తెచ్చి తాము అనుకున్న వ్యక్తికే అధ్యక్ష పదవి ఇవ్వాలని ప్రయత్నం చేస్తోంది. మరోవైపు ఎన్డీఏ కూటమిలో కీ రోల్ ప్లే చేస్తున్న టీడీపీ, జేడీయూ పార్టీలు స్పీకర్ పదవిని ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. కేంద్ర కేబినెట్‌లో కూడా కీలకమైన హోంశాఖ, రక్షణ, ఆర్థిక, విదేశీ వంటి శాఖలన్నీ బీజేపీ తమ వద్దే ఉంచుకుంది. దీంతో స్పీకర్ పదవి ఎట్టి పరిస్థితుల్లో తమకు ఇవ్వాలని టీడీపీ, జేడీయూ కోరుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే ఈసారి ఇండియా కూటమి బలంగా ఉండటం, సభ వ్యవహారాలు నడపటం కీలకంగా మారడంతో? స్పీకర్ పదవిని బీజేపీకి చెందిన వ్యక్తికే ఇవ్వాలని కాషాయ పార్టీ హై కమాండ్ భావిస్తున్నట్లుగా జోరుగా ప్రచారం జరుగుతోంది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా వారసులుగా బీజేపీ నేతలు ఆంధ్రప్రదేశ్‌కు దగ్గబాటి పురందేశ్వరి పేరు బలంగా వినిపిస్తోంది. ఆమెతోపాటు ఒడిశా నుంచి బీజేపీలో చేరిన కటక్ ఎంపీ ఎంపీ భర్తృహరి మహతాబ్, రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి వసుంధరా రాజే పేర్లు ప్రముఖంగా వినిపిస్తుండగా.. ఓం బిర్లానే మరోసారి లోక్‌సభ స్పీకర్‌గా నియమించే అవకాశం ఉందంటూ జాతీయ మీడియా కథనాలు వెలుగులోకి వచ్చాయి. ఇక రాజ్యాంగ నిబంధనలు ప్రకారం కొత్త లోక్‌సభ మొదటి సారి సమావేశానికి ముందు స్పీకర్ పదవి ఖాళీ అవుతుంది. కొత్త ఎంపీలతో ప్రమాణస్వీకారం చేయించడానికి సభలోని సీనియర్ సభ్యుడిని ప్రొటెం స్పీకర్‌గా రాష్ట్రపతి నియమిస్తారు. ప్రొటెం స్పీకర్ రేసులో కాంగ్రెస్ సీనియర్ నేత కొడికున్నిల్ సురేశ్ పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. ఎనిమిది సార్లు లోక్‌సభ సభ్యునిగా ఎన్నికైన సురేష్ పార్లమెంటరీ అనుభవం పరంగా అత్యంత సీనియర్ కావడం కలిసివచ్చే అంశం. మొత్తంగా ఎన్నికలో 233 స్థానాల్లో గెలుపొందిన విపక్ష ఇండియా కూటమి.. డిప్యూటీ స్పీకర్ పదవి విషయంలో తగ్గేదేలే అంటోంది. లేదంటే స్పీకర్ ఎన్నిక జరగాల్సిందేనన్న డిమాండ్ వినిపిస్తోంది.

# ఓఆర్ఆర్, రీజినల్ రింగ్ రోడ్డు మధ్య రేడియల్ రోడ్లు

(మొదటి తరువాయి)

చార్జీలు చెల్లించకపోవడంతో పనులు ఆగిపోయాయని చెప్పారు. తాను కేంద్ర మంత్రి గడ్కరీని కలిసి యుటిలిటీ చార్జీలు చెల్లిస్తామని చెప్పానని, దాంతో పనులు ప్రారంభమయ్యాయని అన్నారు. ఏ రోడ్డు చెడిపోయినా కేవలం కాంట్రాక్టరే బాధ్యుడు కాదని, సంబంధిత అధికారి కూడా బాధ్యత వహించాల్సి ఉంటుందని సూచించారు. అంబర్ పేట ఫ్లై ఓవర్ పనులు త్వరలోనే పూర్తి కాబోతున్నాయని, నెల రోజుల్లో ప్రారంభిస్తామని ఈఎన్సీకి మంత్రికి చెప్పారు. ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ తర్వాత మరో 4.4 కిలోమీటర్ల 6 లేన్ల రహదారి విస్తరణ 82 శాతం పూర్తయ్యిందని, అటవీ అనుమతుల 1.1 కి.మీ వల్ల ఆగిందని, అటవీ అనుమతులు కాగానే పనులను పూర్తి చేస్తామని ఈఎన్సీకి మంత్రికి వివరించారు. డిసెంబరులోపే హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి (ఎన్‌హెచ్ -65) విస్తరణ పనులు పూర్తయ్యేలా చూస్తామని కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. రహదారులపై సమీక్ష అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'రాష్ట్రానికి కీలకమైన ప్రాజెక్టులు కాంగ్రెస్ హయాంలోనే వచ్చాయి. ఔటర్ రింగ్‌రోడ్డు, శంషాబాద్ విమానాశ్రయంతో హైదరాబాద్ రూపురేఖలు మారిపోయాయి. నల్గొండ బైపాస్ రోడ్డు గురించి కేంద్రమంత్రి గడ్కరీతో చర్చించా. ఆర్‌ఆర్‌ఆర్‌ను కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోలేదని కేంద్ర మంత్రి చెప్పారు. యుటిలిటి ఛార్జీలు భరించేందుకు భారాస ప్రభుత్వం ఇష్టపడలేదు.

# ఇంటర్ పుస్తకాలు అందకపోవడం శోచనీయం

(మొదటి తరువాయి)

బుధవారం ఉదయం ఎక్స్ వేదికగా ట్వీట్ పెట్టారు. ప్రజా పాలన అని ప్రచారం చేసుకునే ఈ ప్రభుత్వానికి విద్య మీద, విద్యార్థుల భవిష్యత్తు మీద ఉన్న చిత్తశుద్ధికి ఇది నిదర్శనం అని అన్నారు. 422 జూనియర్ కాలేజీల్లో లక్షా 60 వేల మంది పేద, బలహీన వర్గాల విద్యార్థులు చదువుతున్నారన్నారు. వారికి నాణ్యమైన విద్య అందించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. రాష్ట్రంలోని కొన్ని జూనియర్ కాలేజీల్లో మొదటి ఏడాది జీరో అడ్మిషన్స్ నమోదవడం పట్ల ప్రభుత్వం దృష్టి సారించి ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేసేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయడంతో పాటు, జూనియర్ కాలేజీల్లో విధులు నిర్వర్తించే 1,654 గెస్ట్ ఫ్యాకల్టీని రెన్యువల్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కొత్తగా మంజూరైన జూనియర్ కాలేజీల్లో పోస్టులు మంజూరు చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు హరీశ్ రావు వెల్లడించారు.

# కేజ్రీవాల్ కస్టడీ 3 వరకు పొడిగింపు

(మొదటి తరువాయి)

ముందు హాజరు పరిచారు. సీఎం అరవింద్ కేజ్రీవాల్ రూ.100 కోట్లు డిమాండ్ చేసినట్లుగా ఆధారాలు ఉన్నాయని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కోర్టుకు తెలిపింది. అరెస్టుకు ముందే ఆధారాలు సేకరించినట్లుగా పేర్కొంది. కేజ్రీవాల్ పీఎంఎల్‌ఏ కింద దాఖలు చేసిన ఛార్జిషీట్లలో ఆయన పేరు లేదని కేజ్రీవాల్ తరపు న్యాయవాది విక్రమ్ చౌదరి వాదించారు. సీబీఐ దాఖలు చేసిన ఎఫ్ఐఆర్‌లో సైతం కేజ్రీవాల్‌ను నిందితుడిగా పేర్కొన లేదన్నారు. కేజ్రీవాల్ కింది కోర్టులో బెయిల్ పిటిషన్ వేయవచ్చని మే 10న సుప్రీం కోర్టు ఆదేశాల్లో పేర్కొన్న విషయాన్ని ప్రస్తావించారు. ఎన్నికల సమయంలో కేజ్రీవాల్ అరెస్టు సమయం వెనుక దురుద్దేశం ఉందన్నారు.

# ఆ ఇద్దరూ మన ప్రగతి రథచక్రాలు

(మొదటి తరువాయి)

ప్రకటించంతో ఇండియా 'ఇన్‌ఫ్రాస్టక్చర్ స్టోరీ' మొదలైందని, అది గత దశాబ్దంలో 'టేకాఫ్' అయిందని చెప్పారు. ముంబైలో జరిగిన సీఆర్ఐఎస్ఐఎల్ కార్యక్రమంలో అదానీ మాట్లాడుతూ, భారత్ ఆసాధారణ ప్రయాణంలో 1991 నుంచి 2014 వరకూ 'రన్‌వే' నిర్మాణానికి గట్టి ఫౌండేషన్ పడిందని, 2014 నుంచి 2024 వరకూ విమానం దూసుకెళ్లిందని అన్నారు. మన్మోహన్ సింగ్ అప్పటి వరకూ ఉన్న 'లైసెన్స్ రాజ్' విధానానికి తెరదించి ఆర్థిక సరళీకరణ విధానాన్ని తీసుకువచ్చారని, గత విధానంలో వ్యాపారులు పెట్టాలంటే ఎన్నో అనుమతులు అవసరమయ్యేవని, పెట్టుబడులు పెట్టాలన్నా, ధరలు నిర్ణయం విషయంలోనూ ఆంక్షలు ఉండేవని, సరళీకరణ విధానంతో ఆ అవరోధాలు తొలగాయని చెప్పారు. గత దశాబ్ద కాలంలో మౌలిక వసతుల కల్పనారంగంలో గణనీయమైన ప్రగతి సాధించామని అన్నారు. క్వాలిటీ ఆఫ్ గవర్నర్ ఇందుకు ఎంతో దోహదపడిందని, దేశ ముఖచిత్రమే మారిపోయిందని చెప్పారు. నేషనల్ ఇంటిగ్రేటెడ్ పైప్‌లైన్ (ఎన్ఐపీ)పై మాట్లాడుతూ, పబ్లిక్, ప్రైవేటు రంగం పెట్టుబడుల రెండిటి పార్టిసిపేషన్ ఇందులో కీలకమన్నారు. 2020-25కు ప్రాజె÷-టకెడ్ ఇన్వెస్టెమెంట్ రూ.111 లక్షల కోట్ల పైమాటేనని చెప్పారు. దేశవ్యాప్తంగా ఎనర్జీ, లాజిస్టిక్స్, వాటర్, విమానాశ్రయాలు, సోషనల్ ఇన్‌ప్రాస్టక్చర్ వంటి 9,000 ఇన్‌ఫ్రాస్టుకర్చర్ ప్రాజెక్టులు కార్యరూపంలోకి వస్తాయన్నారు. ఎనర్జీ ట్రాన్సిషన్ స్పేస్‌లో అదానీ గ్రూప్ 100 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టాలనే యోచనలో ఉందని గౌతమ్ అదానీ తెలిపారు. ఇండియా ఆర్థిక వృద్ధిలో గ్రీన్ ఎనర్జీ కీలక పాత్ర వహించనున్నట్టు చెప్పారు. కచ్ జిల్లాలో ఇప్పటికే తాము పునరుత్పత్తి ఇంధన పార్క్ ఏర్పాటు చేశామని తెలిపారు.

# నీట్ ఆందోళనలకు కాంగ్రెస్ మద్దతు

(మొదటి తరువాయి)

రోజున నీట్‌లో జరిగిన అక్రమాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ దేశవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చింది. జూన్ 21న దేశవ్యాప్తంగా అన్ని పార్టీ యూనిట్లలో నిరసనలు చేపట్టాలని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ బుధవారం కోరారు. నీట్ పరీక్ష నిర్వహణలో అక్రమాలు జరిగాయని చెప్పడానికి బిహార్, గుజరాత్, హరియాణాల్లో జరిగిన అరెస్టులే నిదర్శనమని ఆయన అన్నారు. భాజపా పాలిత రాష్ట్రాల్లో వ్యవస్థీకృత అవినీతి స్పష్టంగా కనిపిస్తోందని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా నిర్వహించే పరీక్షల్లో జరిగే ఇటువంటి అక్రమాలు పరీక్ష ప్రక్రియల విశ్వసనీయతను దెబ్బ తీస్తాయన్నారు. దీని వల్ల ఎందరో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకం అవుతోందని మండిపడ్డారు. కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో పేపర్ లీకేజీలకు వ్యతిరేకంగా కఠిన చట్టాలను అమలు చేస్తామని, యువత భవిష్యత్తుకు భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అందులో భాగంగానే విద్యార్థులకు న్యాయం అందేలా చేయడం కోసం తాము దేశవ్యాప్త ఆందోళనలకు పిలుపునిస్తున్నామని తెలిపారు.

# నా పదవి కరీంనగర్ ప్రజల భిక్ష

(మొదటి తరువాయి)

తాను కార్పొరేటర్ స్థాయి నుంచి కేంద్ర మంత్రి వరకు ఎదిగానని చెప్పారు. కేసీఆర్ మూర్ఖపు పాలనపై పోరాడిన వారు తనతోపాటు కొంతమంది లాఠీ దెబ్బలు తిన్నారని గుర్తు చేశారు. ప్రజాసంగ్రామ యాత్ర పేరుతో 155 రోజులు పాదయాత్ర చేసి 1600 కి.మీలు తిరిగితే.. నా అడుగులో అడుగు వేసి కార్యకర్తలు నడిచినందునే ఈ పదవి వచ్చింది. అందుకే ఈ పదవి కార్యకర్తలకే అంకితం. కార్యకర్తలు నా పక్షాన ఉండకుంటే.. లాఠీదెబ్బలు తినకుంటే, జైలుకు వెళ్లకుంటే నాకు ఈ గుర్తింపు వచ్చేది కాదన్నారు. కేంద్ర మంత్రి పదవి అధికారం కోసమో, పదవులు అనుభవించడానికో... అక్రమంగా సంపాదించుకోవడానికో కాదు.. దేశ రక్షణ, ధర్మ రక్షణ, సమాజ సంఘటితం కోసం... తెలంగాణ అభివృద్ధే లక్ష్యంగా పనిచేయడం కోసం ఉపయోగిస్తా. రాజకీయాలకు అతీతంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఈ పదవిని ఉపయోగిస్తా.'అని బండి సంజయ్ అన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలు... ఎన్నికల తరువాత పూర్తిగా తెలంగాణ అభివృద్ధి, కరీంనగర్ అభివృద్ధి కోసమే పనిచేస్తానని అన్నారు. రేపు కిషన్ రెడ్డి రాష్ట్రానికి రానున్న నేపథ్యంలో ఆయనతో కలిసి బేగంపేట విమానాశ్రయం నుండి పార్టీ రాష్ట్ర కార్యాలయానికి వెళుతున్నా. సెల్యూట్ తెలంగాణ పేరుతో నిర్వహించే ఈ కార్యక్రమానికి తెలంగాణలోని ప్రతి ఒక్కరూ తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నా అని బండి సంజయ్ అన్నారు.

# విద్య హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి..

**-ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకోవాలి...**
**-హైకోర్టు న్యాయవాది రాపోలు భాస్కర్**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

తెలంగాణలో విద్య హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్ట చర్యలు తీసుకోవాలని హైకోర్టు న్యాయవాది రాపోలు భాస్కర్ అన్నారు. బుధవారం మలక్ పేట కళ్యాణ్ నగర్ లో ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ విద్య హక్కు చట్టం కింద ప్రతి ప్రైవేట్.కార్పొరేట్ పాఠశాలలో 25 శాతం సీట్లు పేద విద్యార్థులకు ఉచితంగా కేటాయించాలన్నారు ప్రభుత్వాలు ప్రైవేటీకరణకు ప్రోత్సహించడం వలన విద్యా వ్యాపారంగ మారిందని ఆరోపించారు. పిల్లలకు నాణ్యమైన గుణాత్మక విద్య అందించాల్సిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం వాటి పేరుతో వేలాది రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారని విమర్శించారు. నర్సరీ నుంచి మొదలుకొని పదో తరగతి వరకు వేలాది రూపాయలు ఫీజులు వాళ్లే నిర్ణయించి వసూలు చేయడం సరైనది కాదన్నారు. ప్రభుత్వం విద్యాశాఖ అధికారులు ఈ విషయంపై పట్టించుకోకపోవడం దారుణమన్నారు. విద్యాహక్కు చట్టం పకడ్బందీగా అమలు చేయాలని, ఫీజుల నియంత్రణ చట్టం తీసుకోరావాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వమే తరగతుల వారీగా ఫీజు నిర్ణయించి అట్టి ఫీజులను నోటీసు బోర్డుపై ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రైవేటు పాఠశాలలో డ్రస్సులు, పుస్తకాలు అమ్మే విధానాన్ని పూర్తిగా అరికట్టాలని డిమాండ్ చేశారు. కొత్త కొత్త బ్రాండ్ల పేరుతో తల్లిదండ్రులను మోసం చేస్తూ వేలాది రూపాయలు వసూలు చేసే కార్పొరేట్ సంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రస్థాయిలో ఫీజులు నియంత్రణ కోసం ప్రత్యేక రెగ్యులేషన్ కౌన్సిల్ ఏర్పాటు చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం 20 నుంచి 50% ఫీజులు పెంచుతున్న కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలన్నారు. ఒకే పేరుతో వందలాది బ్రాంచీలు పెడుతూ విద్యా వ్యాపారాన్ని ప్రోత్సహిస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థల అనుమతులు రద్దు చేయాలన్నారు. ఇరుకైన గదుల్లో సేఫ్టీ లేని విద్యా సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. వీటి అమలు కోసం ప్రభుత్వం కృషి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి వినతి సమర్పించినట్లు స్పష్టం చేశారు.. ప్రభుత్వం స్పందించక పోతే న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరించారు

# విజయవంతంగా ప్రపంచ సికిల్ సెల్ పై అవగాహన

**-జాతి నులిపురుగుల దినోత్సవం పై ర్యాలీ నిర్వహణ**



**పినపాక/తరంగాలు**

బుదవారం పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ర్యాలీ నిర్వహించి అన్ని ఆరోగ్య ఉపకేంద్రాలలో,ఆమ్ సెంటర్ లో సికీల్ సెల్ అవగాహన పరీక్షలు నిర్వహించారు మరియు చేసిన వారికి కార్డులు అంద చేయటం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ దుర్గా భవాని మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రజలకు సికిల్ సెల్ ఎనిమియ పై మరింతగా అవగాహన పెంచాలనిసిన బాధ్యత మన అందరి పై ఉన్నదని, అదేవిదంగా గురువారం జరగబోయే జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా అన్ని ప్రభుత్వ శాఖల వారితో సమన్వయయం చేసుకుంటూ1- 19 సంల వయసు ఉన్న వారందరికీ ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వాలని పినపాక జిల్లా పరిషత్ స్కూల్ నుండి ర్యాలీ చేయడం జరిగిందని ఈ సందర్భంగా దుర్గ భవాని తెలిపారు. ఈ కార్యక్రమం అన్ని అంగన్వాడి కేంద్రాలలో ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ, ఎంపీటీసీ చింతపండు సత్య ఎంపిడిఓ రామకృష్ణ ఎంపీఓ వెంకటేశ్వరరావు , జిల్లా పరిషత్ హై స్కూల్ హెడ్మాస్టర్ రమణ , హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# ఆ ఆరోపణలలో నిజం లేదు దర్యాప అనంతరం సర్టిఫికెట్లు అందజేస్తాం

**-తహసీల్దార్ సూర్య నారాయణ**



**పినపాక/తరంగాలు**

కుల ధ్రువీకరణ పత్రాల జాప్యంలో తనపై వస్తున్న ఆరోపణలను పినపాక తాసిల్దార్ సూర్యనారాయణ ఖండించారు. మంగళవారం ఆయన పినపాక తహసిల్దార్ కార్యాలయంలో మాట్లాడుతూ క్రిస్టియన్ మతం లో ఉంటూ చర్చిలకు వెళ్లే వారిని గుర్తించి ఎస్సీ సర్టిఫికెట్లు కాకుండా బీసీసీ సర్ఫేగట్టు మంజూరు చేస్తామని తెలిపారు. ప్రతి గ్రామం నుండి చర్చికి వెళ్లే వారి లిస్టు తీసుకున్నామని తెలిపారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ల ద్వారా పూర్తిస్థాయిలో దర్యాప్తు అనంతరం సర్టిఫికెట్లను మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఒకటి రెండు రోజులు ఆలస్యం అవుతుంది తప్ప నిర్ణీత గడువులోగానే సర్టిఫికెట్లు అందిస్తున్నామని తెలిపారు. తనపై వస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని ప్రజలకు తెలియజేశారు. క్రిస్టియన్ మతం లో కొనసాగుతున్న వారికి ఎస్సీ సర్టిఫికెట్ ఇవ్వడం కుదరదని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే వారికి బీసీసీ సర్టిఫికెట్లు అందిస్తున్నట్లుగా తెలిపారు.

# అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు పోషకాహారం అందజేయాలి





**-కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**తరంగాలు న్యూస్ /మహబూబాబాద్,**

అంగన్ వాడీ కేంద్రాల ద్వారా గర్భీనీలకు, బాలింతలకు, పిల్లలకు పౌష్టికాహారం లభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా సంక్షేమ అధికారి, సి. డి.పి.ఓ లు, సూపర్వైజర్స్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు పోషకాహారం అందజేయాలని అన్నారు. బాలింతలు, గర్భిణులు, పిల్లల హాజరును క్రమం తప్పకుండా నమోదు చేయాలన్నారు. ప్రతి నెలా క్రమం తప్పకుండా పోషకాహారం పంపిణీ చేయాలని చెప్పారు. పిల్లల ఎదుగుదల ఎత్తు బరువులను కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. శారీరక, మానసిక ఎదుగుదలలో లోపాలు ఉన్న పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూల్స్ యాక్టివిటీస్‌లో పిల్లలు ఆట పాటలతో కూడిన విద్యను నేర్చుకునేలా ప్రోత్సహించాలన్నారు. అంగన్‌వాడీకేంద్రాల్లో పంపిణీ చేసే కోడిగుడ్లు నాణ్యత ప్రమాణాలను పరిశీలించుకోవాలని తెలిపారు. పాలు, పప్పు, కూరగాయలతో పాటు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని ప్రతి రోజు మధ్యాహ్నం అందించాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో గర్భిణుల వివరాలు సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో నమోదు చేసుకునేలాఅవగాహనకల్పించాలని టీచర్లకు సూచించారు. ప్రసవం తర్వాత బాలింతలు పాటించాల్సిన ఆరోగ్య సూత్రాలు, ఆహార నియమాలను తెలియజేయాలని తెలిపారు. sam & mam పిల్లలకు 180 రోజుల పాటు ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షక ణ తో ప్రత్యేక శ్రద్ధతో పర్యవేక్షక ణ తో కూడిన పౌష్టికాహారం అందించాలని సూచించారు. ఎక్కడ కూడా నిర్లక్ష్యంగా వ్యవహరి చరాదని, ప్రతి ఒక్క అంగన్ వాడీ కేంద్రాన్ని తనిఖీలు నిర్వహించాలని, అంగన్ వాడీ కేంద్రాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశం లో జిల్లా సంక్షేమ అధికారిణి వరలక్ష్మి, సి.డి.పి.ఓ.లు, అంగన్ వాడీ సూపర్వైజర్స్, పాల్గొన్నారు

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యేల్ల ల సంజీవ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ అగ్రానేత భావి భారత దేశానికి కాబోయే ప్రధానమంత్రి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ సెక్రటరీ భాస్కరుని రఘునాథ రాజు మాజీ మండల అధ్యక్షులు సిరబోయిన మల్లేష్ యాదవ్ కేక్ కట్ చేసి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు రేగు చంద్రశేఖర్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి శ్రీనివాస్ మండల ప్రధాన కార్యదర్శులు వంగల మల్లేష్ , గిరబోయిన మల్కయ్య,సీనియర్ నాయకులు భూమండ్ల లక్ష్మయ్య,



ఆలేటి ఉప్పలయ్య, ఎగ్గిడి వెంకటేష్, తాళపల్లి వెంకటేష్, బోట్ల జహంగీర్, జీవిలికపల్లి రాములు, లోడే మల్లేష్, జల్తారు రాజు, బొడ్డు నాగులు, తండా నారాయణా, యూత్ కాంగ్రెస్ నాయకులు జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు జంపాల నాగచందర్, భూమండ్ల బంగారి, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కాంబోజు పరుశారాములు, జంగావెల్లి రాజశేఖర్, భూమండ్ల మహేష్, అలేటి ఉమేష్,వంగపల్లి నవీన్,గడ్డం గణేష్,పన్నీరు గణేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# బకాయి వేతనాలను ఇప్పించాలని ఆలేరు ఎమ్మెల్యేకి వినతిపత్రం ఇచ్చిన జిపి సిబ్బంది



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులు బీర్ల ఐలయ్యకి గ్రామపంచాయతీ సిబ్బంది పెండింగ్ వేతనాలు ఒక్కో గ్రామపంచాయతీ సిబ్బందికి ఆరు నెలల నుండి తొమ్మిది నెలల వరకు బకాయి వేతనాలు రావాలి కావున అట్టి వేతనాలు ఇప్పించగలరని ఎమ్మెల్యేకి వినతి పత్రం ఇచ్చారు.ఇందులో పాల్గొన్నవారు సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరు మల్లేశం గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ గణపతి రెడ్డి రాష్ట్ర కమిటీ సభ్యురాలు పొట్ట యాదమ్మ జిల్లా నాయకులు నోముల స్వామి బొమ్మలరామారం మండలం గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిపఉపా హెచ్చ్ఎం మహాదేవరెడ్డిని సన్మానించిన 2003-04 పదవ తరగతి విద్యార్థులు



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల పాఠశాల విద్యాశాఖ ఇచ్చిన ప్రమోషన్లలో భాగంగా ఆత్మకూరు (ఎం) ఉన్నత పాఠశాలకు గెజిటెడ్ హెడ్ మాస్టర్ గా పదోన్నతి పొంది బాధ్యతలు స్వీకరించిన కె. మహదేవ రెడ్డిని గతంలో 2003-04 బ్యాచ్ కి గణిత ఉపాధ్యాయులగా విద్యా బుద్ధులు నేర్పిన గురువుని విద్యార్థులు బుధవారం రోజు శాలువతో ఘనంగా సన్మానించుకొని అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అలాగే మహాదేవరెడ్డి దగ్గర చదువు నేర్చుకొని వివిధ విభాగాలలో ఉద్యోగాలు చేస్తున్న విద్యార్థులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో బూడిద శేఖర్ గౌడ్, బోడ అమరెందర్, కోరే అశోక్, సాయిని కిరణ్,గండు ఆంజనేయులు, చెరుకు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు






**-భాను బ్లడ్ చారిటబుల్ ట్రస్ట్, ఎల్ వి ప్రసాద్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహణ**
**-100 మందికి పైనే కంటి వైద్య పరీక్షలు**

**పినపాక /తరంగాలు** మండలంలోని కమలాపురం గ్రామంలో భాను బ్లడ్ చారిటబుల్ ట్రస్ట్, ఎల్ వి ప్రసాద్ హాస్పిటల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు ఈ వైద్య శిబిరంలో సుమారుగా 100 మందికి పైగా కంటి వృద్ధులకు ,చిన్న పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా భాను బ్లడ్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు రాఘవులు మాట్లాడుతూ... పేదవారికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి కావలసిన మందులు ఇస్తామన్నారు. పేషెంట్లకు ఆపరేషన్ అవసర మైతే వెంటనే వారిని పాల్వంచ లేదా హైదరాబాదు తరలించి ఉచిత కంటి ఆపరేషన్ నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం మణుగూరు ఎల్వి ప్రసాద్ బ్రాంచ్ ఆస్పటల్ డాక్టర్ బండ అశోక్ మాట్లాడుతూ.. ఆయా మండలాలలో, గ్రామాల్లో మేము నిర్వహించే ఈ యొక్క ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో గుంటుపల్లి రాఘవులు, సంతపురి శివకుమార్, ఆకిన సతీష్, గ్రామస్తులు సంతపురి కొండబాబు, వావిలాల నరసయ్య, మునిగల శ్రీను. తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు ఇందిరా కాంగ్రెసు భవనంలో రాజీవ్ గాంధీ జన్మదిన వేడుకలు




**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రంలోని ఇందిరా కాంగ్రెస్ భవనంలో భారత భావి ప్రధానమంత్రి రాహుల్ గాంధీ పుట్టినరోజు సంబరాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ జనగామ ఉపేందర్ రెడ్డి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం ఏ ఎజాస్, మహిళా జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ, పద్మా వెంకట్ స్వామి, ఒకటో వార్డు కౌన్సిలర్ చింతల పాణి, సునీత శ్రీనివాస్ రెడ్డి, ఎం డి జానుద్దీన్, వల్లేపు ఉప్పలయ్య, పొరల సతీష్, మల్లెల శ్రీకాంత్, బీదనీ భాస్కర్, అంగడి ఆంజనేయులు, సాగర్, ఎండి బాబా, ఎండి జావిద్, ఎండి జలీల్, అంతే అఖిల్, పర్రె రమేష్, మేష్ మహిళా అధ్యక్షురాలు దీప తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**-రాహుల్ గాంధీని ప్రధానిగా చూడటమే లక్ష్యం: పినపాక కాంగ్రెస్ నాయకులు**
**-కేక్ కట్ చేసి, కాంగ్రెస్ పార్టీ నాయకుల సంబరాలు**



**పినపాక /తరంగాలు** జోడోయాత్రతో దేశం మొత్తాన్ని ఏకం చేసి సామాన్యుడిలా పేదలతో, పార్టీ కార్యకర్తలతో కలిసి కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు ప్రజల కష్టాలు తెలుసుకున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను పినపాక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోడిశాల రామనాథం ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్డులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ జోడయాత్రలో భాగంగా కాలినడకన మండుటెండలను లెక్కచేయకుండా వేలాది కిలోమీటర్లు నడిచిన కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీనేనని అన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చూసేంతవరకు కాంగ్రెస్ పార్టీ సైనికులు తన వెంటే ఉంటారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అమలుపరుస్తున్న పథకాలకు, రాహుల్ గాంధీ సేవా దృక్పథానికి పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక సీట్లు గెలుచుకోవడం జరిగిందని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి బసిరుద్దీన్, మండల సీనియర్ నాయకులు ఊడుముల లక్ష్మారెడ్డి, గంగిరెడ్డి వెంకట్రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ వెంకటేశ్వర రెడ్డి, స్వతంత్ర రెడ్డి, మాజీ సర్పంచ్ కర్స కృష్ణంరాజు, బోడ లక్ష్మణ్, కొండేరు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**-పాల్గొన్న మంత్రి పొంగులేటి, డిసిసి అధ్యక్షులు**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా** కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో బుధవారం ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ..నిత్యం ప్రజా శ్రేయస్సు కోసం పరితపించే ప్రజా నాయకులు రాహుల్ గాంధీ ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో చేసుకోవాలని ఆకాంక్షించారు. కష్ట జీవుల తోడు ఆయన మనస్తత్వం అని, త్యాగం వారసత్వం అని ఈ దేశపు రేపటి ఆశల రాజర్షి రాహుల్ గాంధీ అని కొనియాడారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మంత్రి పొంగులేటి శ్రీనవాసరెడ్డి రెడ్డి ని శాలువాతో సత్కరించినారు. ఈ కార్యక్రమంలో.. మాజి ఎమ్మెల్యే లు పోట్ల నాగేశ్వరరావు,బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మెన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహ్మద్ జావేద్, నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వాహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, రాష్ట్ర ఒ బి సి సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు కొత్తా సీతారాములు,ఖమ్మం నియోజకవర్గ పి సి సి సభ్యులు, జిల్లా ఒ బి సి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్,జిల్లా ఒ బి సి సెల్ ఉపాధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న, బొమ్మి డి శ్రీనివాస్ యాదవ్ , గజ్జి సూర్యనారాయణ,పల్లెబోయిన భారతి చంద్రం, మండడపు లక్ష్మి మనోహర్,మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, తాళ్లూరి హనుమంతరావు, బెడద సత్యనారాయణ, నగర మైనారిటీ , ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు షేక్ అబ్బాస్ బేగ్, నరాల నరేష్,నగర కాంగ్రెస్ నాయకులు మహమూద్, బండి నాగేశ్వరరావు, బొజెడ్ల సత్యనారాయన, జిల్లా కిసాన్ కాంగ్రెస్ నాయకులు కొట్టేముక్కల నాగేశ్వరరావు, ప్రతిభారెడ్డి, బచ్చులికూర నాగరాజు, జెర్రిపోతుల అంజని కుమార్, యడవల్లి నాగరాజు, తవిడబోయిన రవి, రియాజ్, నూకారపు వెంకటేశ్వరరావు, ఫజల్, బెజ్జం గంగాధర్, సుబాని, నాగటి ఛంద్రం, దోన్వాన్ వెంకట్రావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ సికింద్రాబాద్ జిల్లా కన్వీనర్ గా బాలకృష్ణ నియామకం



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం** సికింద్రాబాద్ పీజీ కళాశాలలో ఎం ఎస్ డబ్ల్యూ ద్వితీయ సంవత్సరంచదువుతున్న చెర్క బాలకృష్ణ వలిగొండమండలపరిధిలోనిగోకారంగ్రామ వాస్తవ్యులు అఖిల భారత విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో వరంగల్ లో జరిగిన తెలంగాణ ప్రాంత అభ్యాసవర్గలో భాగంగా ఈ నెల 15,16,17 వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల వరంగల్,వేదికగా ఎబీవిపి రాష్ట్ర అధ్యక్షులు డా"ఎన్ జానా రెడ్డి సికింద్రాబాద్ జిల్లా కన్వీనర్ గా బాలకృష్ణనుప్రకటించారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, విద్యారంగసమస్యలతో పాటు విద్యార్థులను జాతీయవాదులుగా తీర్చిదిద్దడంలో కీలకమైన పాత్ర పోషించాలనిఅన్నారు. బాలకృష్ణ గతంలో విద్యారంగ సమస్యల పట్ల అనేక ఉద్యమాలు నిర్వహించి విద్యారంగ సమస్యలను పరిష్కరించారని అన్నారు. బాలకృష్ణ రానున్న రోజులలో విద్యారంగసమస్యలను పరిష్కరిస్తూనే విద్యార్థి పరిషత్ సంస్థ బలోపేతం కోసం కృషి చేస్తారని నమ్మకంతో గతంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా బాధ్యతలని సక్రమంగా నిర్వహించడం కారణంగా ప్రశంసిస్తూ అదనపు బాధ్యతగా సికింద్రాబాద్ జిల్లా కన్వీనర్ గా నియమించారు. అనంతరం బాలకృష్ణ మాట్లాడుతు నాపై నమ్మకం ఉంచి ఈ యొక్క బాధ్యత ఇచ్చినందుకు విద్యార్థి పరిషత్ సంస్థని ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దే విధంగా ఆర్గనైజేషన్ బలోపేతం కోసం కృషి చేస్తా అని అన్నారు. విద్య రంగ సమస్యల పట్లఅనేకకార్యక్రమాలను,ఉద్యమాలు నిర్వహిస్తానని అన్నారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యత ఇచ్చినందుకు ఏబీవీపీ రాష్ట్ర శాఖకు కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు మిర్యాలగూడలో విద్యుత్ కోతలు.. వేళలు ఇవే..!



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ పట్టణంలో రేపు (గురువారం ) 20 న చిన్నచిన్న మరమ్మతుల కారణంగా విద్యుత్ కోత విధించనున్నట్లు ఏఈలు వెంకటరెడ్డి, వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం ఉదయం 8గంటల నుండి 10 గంటల వరకు మిర్యాలగూడ టౌన్ సబ్ స్టేషన్ లో చిన్న చిన్న రిపేరులు ఉన్నాయని వారు తెలిపారు. అందుకుగాను కరెంట్ సప్లై నిలిపివేయబడును. కావున టౌన్ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న వినోబానగర్, రెడ్డి కాలనీ, అశోక్ నగర్, ముత్తిరెడ్డి కుంట, సుందర్ నగర్, డాక్టర్స్ కాలనీ, ఇస్లాంపురం, గాంధీనగర్, షాబునగర్, తాళ్ల గడ్డ, విద్యానగర్, బంగారిగడ్డ, సీతారాంపురం, శాంతినగర్ లకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని తెలిపారు. గృహ, వాణిజ్య వినియోగదారులు, ప్రజలు విద్యుత్ సిబ్బందికి, అధికారులకు సహకరించాలని కోరారు.

# సహస్ర నిందితుణ్ణి కఠినంగా శిక్షించాలి

**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:**
పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ కట్నపల్లిలో రైస్ మిల్లులో ఆరేళ్ళ చిన్నారి సహస్ర పై జరిగిన దాష్టికాన్ని ఎన్ హెచ్ ఆర్ సి ఈ ఓ చైర్మన్ మహమ్మద్ మొయినొద్దీన్ తీవ్రంగా ఖండించారు. పసిపాపలపై జరుగుతున్న ఆరాచకాలపై ప్రభత్వం వెంటనే స్పందించాలని, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి సత్వరమే చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికార ప్రభుత్వన్ని కోరారు. క్రూరుడు బలరాం ను జైలులో పెట్టి కాలాయాపన చేయకుండా వెంటనే కఠిన శిక్షను విధించాలని డిమాండ్ చేశారు. తల్లి ఒడిలో నిద్రిస్తున్న పాపలకు కూడా రక్షణ లేకుండా ఉంటే రక్షణ శాఖ ఏం చేస్తున్నారని , తల్లుల కడుపుకోతకు బాద్యులు ఎవరనిప్రశ్నించారు. స్త్రీలు తమ హక్కుల కోసం పోరాడాలని , ఆడపిల్లలకు రక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.



ఆడపిల్లలు , స్త్రీలపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల చట్టారీత్య చర్యలు తీసుకోవాలని, దోషులకు బహిరంగంగా శిక్షలు వేస్తే రానున్న రోజుల్లో ఇలాంటి దుష్పరిణామాలు జరగవని తెలిపారు. అత్యాచారం చేసి, హత్య చేసి ఆధారాలతో దొరికిన మానవ మృగానికి తగిన శిక్ష పడే వరకు ఎన్ హెచ్ ఆర్ సి డబ్ల్యూ ఈ ఓ పోరాడుతుందని చైర్మన్ మొయినొద్దీన్ తెలిపారు. మాతృ మూర్తులకు రక్షణ లేకుండా చేస్తున్న బలరామ్ లాంటి క్రూర మృగాలకు తగిన శిక్షలు వేసి మహిళలకు, ఆడపిల్లలకు రక్షణ కల్పించిన రోజే వారు స్వేచ్ఛగా జీవించ గలుగుతారని ఎన్ హెచ్ ఆర్ సి డబ్ల్యూ ఈ ఓ మహిళా విభాగపు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు ఫరాన తెలిపారు. వరంగల్ జిల్లా కేంద్రంలో ఇంచార్జి గనిపాక కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం లో రాష్ట్ర అధ్యక్షులు సుధాకర్, ప్రధాన కార్యదర్శి వేణు గౌడ్, హనుమకొండ జిల్లా అధ్యక్షులు వి. గోవర్ధన్, వివిధ జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, ఆర్గనైజేషన్ సభ్యులు రఘువీర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీఓ కార్యాలయంలో గుడ్ గవర్నన్స్ పారామిటర్స్ పైన సమీక్ష

**తరంగాలు,ఆలేరు ఆర్సీ :**



యాదాద్రి భువనగిరి జిల్లా ఈరోజు ఆత్మకూరు(ఎం)మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం గుడ్ గవర్నన్స్ పారామిటర్స్ పైన సమీక్షా నిర్వహించిన ఐఈసీ నోడల్ ఆఫీసర్ చండిరాణి,ప్లాంటేషన్ మేనేజర్ ఇనాయత్ అలీ గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ క్షేత్ర సహాయకులు మరియు ఉపాధి హామీ సిబ్బందీతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎంపీడీఓ ఎండీ నిరంజన్ వలీ,ఎంపీఓ జులూరు పద్మావతి, ఉపాధి హామీ ఏపీఓ బోడిగే రమేష్ గౌడ్, ఈసీ సుంకరి శ్రీనివాస్ గౌడ్, సాంకేతిక సహాయకులు ఏగు మల్లేష్ యాదవ్, దంతూరీ శ్రీశైలం గౌడ్, జమాండ్ల యాదిరెడ్డి, దొమెటీక నిర్మల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ ఏఫ్ఏలు పాల్గొన్నారు.

## జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో పోస్టుల భర్తీ కోసం దరఖాస్తుల ఆహ్వానం

**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలలో వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న(32) పోస్టుల భర్తీకి తెలంగాణ ప్రభుత్వ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ అనుమతితో యాదాద్రి భువనగిరి జిల్లా పొరుగు సేవల పద్ధతిలో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు టీం మెంబర్ సెక్రటరీ బి.శాంతిశ్రీ నేడొక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అర్హులైన అభ్యర్థులు %ష్ట్రజూం://ఝఝనతీఙ.వశ్రీఝఅస్త్రుఝఖ.స్త్రశీజ.ఱఅ%/ వెబ్సైట్ నుంచి దరఖాస్తును డౌన్లోడ్ చేసుకుని ఈ నెల 18 నుండి 22వ తేది సాయంత్రం 5 గంటలలోగా యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం నందు గల తెలంగాణ ఎంప్లాయిమెంట్ అసిస్టెంట్ మిషన్ (టీం) ఆఫీసులో అందజేయాలని తెలిపారు. నిర్దేశించిన గడువు తర్వాత వచ్చిన దరఖాస్తులు స్వీకరించబడవని, ఇంతకు పూర్వం ప్రజావాణి లేదా టీం కార్యాలయం యందు అప్లై చేసుకున్న వారు కూడా మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేశారు. పూర్తి వివరాలకు జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం నందు గల టీం ఆఫీస్ నందు లేదా https://yadadri.telangana.gov.in% వెబ్సైట్ నందు సంప్రదించాలన్నారు.

## నాణ్యమైన విద్యా,మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యం

**-కస్తూర్బా గాంధీ, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**తరంగాలు ప్రతినిధి/ జఫర్గడ్ :** నాణ్యమైన విద్యా,మెరుగైన వైద్యం, ప్రతీ ఎకరాకు సాగు నీరు అందించడమే లక్ష్యం అని స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలను మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులను, కంప్యూటర్ ల్యాబ్ రూమ్, వంట గదులను పరిశీలించారు. పాఠశాలలోని వసతులతో పాటు నాణ్యమైన భోజనం అందుతుందా అనివిద్యార్థులను



అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఉపాధ్యాయులకు చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని,అందులో భాగంగానే గురుకులాలు, కస్తూరిభా గాంధీ, మాడల్ స్కూల్, జిల్లా పరిషత్ హై స్కూల్ లలో విద్యార్థులకు కనీస వసతులు కల్పించడానికి, పాఠశాలల వారీగా సమస్యలను తెలుసుకునేందుకే తనిఖీలు చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ నెల 21న జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జనగామ జిల్లా పరిధిలోని 5మండలాల గురుకులాలు, కస్తూరిభా గాంధీ, మాడల్ స్కూల్, జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రిన్సిపల్స్, ప్రధాన ఉపాధ్యాయులు, స్పెషల్ ఆఫీసర్లతో ఉదయం 10:30గంటలకు సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు:



**తరంగాలు /సంగెం**
రాహుల్ గాంధీ తన కర్తవ్య దీక్షతో కార్యనిర్వాహన దక్షతతో, నిరంతరం కాంగ్రెస్ పార్టీ కోసం దిశా నిర్దేశం చేస్తు బలోపేతం చేస్తున్న, భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు సంగెం మండల కేంద్రంలోఘనంగా నిర్వహించడం జరిగినది... ఈ కార్యక్రమంలో సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లేటి మాధవరెడ్డి పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధి జనగాం రమేష్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు మడత కేశవులు,మెట్టుపల్లి రమేష్ సీనియర్ నాయకులు కందకట్ల నరహరి సంగెం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆగపాటి రాజు మాజీ సర్పంచ్ ఇండ్ల రవి,పులి సాంబయ్య,వెంకన్న,సారంగం, ఆగపాటి రామకృష్ణ, తాటికొండ శ్రావణ్, తాటికొండ సాయి, మెట్టుపల్లి బాబు, అప్పల కవిత,తదితరులు పాల్గొన్నారు..

## ఆదర్శ నాయకుడు రాహుల్ గాంధీ

**తరంగాలు న్యూస్ తొర్రూరు**
దేశ రాజకీయాల దశా దిశా మార్చుతున్న ఆదర్శ నాయకుడు రాహుల్ గాంధీ అని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ లు అన్నారు. డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం మాజీ ఏఐసీసీ అధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుక సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... న్యాయ్ యాత్ర తరువాత దేశ వ్యాప్తంగా మార్మోగిపోయిన పేరు రాహుల్ అని, గాంధీ కుటుంబ వారసుడిగా రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన రాహుల్.. తనదైన మార్క్తో దేశ రాజకీయాల్లో కీలక శక్తిగా అవతరించారన్నారు. ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో విపక్షాలన్నింటినీ ఏకతాటిపైకి తీసుకొచ్చి అత్యంత బలీయ శక్తిగా ఉన్న బీజేపీని



సమర్థంగా నిలువరించడంలో రాహుల్ సక్సెస్ అయ్యారని అభిప్రాయపడ్డారు. లోక్ సభ ఎన్నికల్లో సర్వే సంస్థలు కూడా అంచనా వేయని రీతిలో ఇండియా కూటమి గణనీయ సంఖ్యలో సీట్లు సాధించడం వెనుక రాహుల్ శ్రమ, వ్యూహాలు ఉన్నాయని గుర్తుచేసారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు కందాడి అచ్చిరెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్, మోత్కూరి రవీంద్రా చారి,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బసనబోయిన రాజేష్ యాదవ్, మహిళ మండల అధ్యక్షురాలు బూర్గుల ప్రశాంతి, ఉపాధ్యక్షురాలు శీలం హరిత,యూత్ పట్టణ అధ్యక్షుడు బసన బోయిన మహేష్ యాదవ్,కాంగ్రెస్ నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి,నడిగడ్డ శ్రీనివాస్, నల్లపు రాజు,లక్ష్మణ్, తండా రవి యాదవ్, బిజ్జాల అనిల్, వేల్పుల వెంకన్న,రవి, వెన్నం సోమిరెడ్డి, వెంకటేశ్వర్లు, సాయి మల్లు,యాదిరెడ్డి,సురేష్,కిరణ్, యాకయ్య, రోహిన్, భరత్, మధు, మనోజ్,మణి, రాములమ్మ,రాణి, అనిత, యశోద, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భావి భారత ప్రధాని రాహుల్ జన్మ దినోత్సవ వేడుకలు



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో పార్లమెంట్ ఫ్లోర్ లీడర్ భావి భారత ప్రధాని రాహుల్ గాంధీజీ జన్మదినోత్సవం సందర్భంగా ఆత్మకూరు(ఎం)మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట కేక్ కట్ చేసి రాహుల్ గాంధీకి శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.

## శ్రీ చైతన్య పాఠశాలకు ఎలాంటి అనుమతులు లేవు

**-సీజ్ చేసిన మండల విద్యాధికారి శ్రీధర్ బాబు**
**-అయోమయంలో పిల్లల తల్లిదండ్రులు**
**-ప్రారంభించిన గంటల వ్యవధిలోనే సీజ్**

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో ఇటీవల శ్రీ చైతన్య పేరు మీదపాఠశాలప్రారంభిస్తున్నట్లు,ప్రచారంజరిగింది.బుధవారంఅనుమతులు లేకుండానే స్కూలు ప్రారంభోత్సవం చేయడంతో అధికారుల దృష్టికి రాగా వెంటనే డిఇఓ ఆదేశాల మేరకు వలిగొండ మండల విద్యాధికారి శ్రీధర్ శ్రీ చైతన్య పాఠశాలను సీజ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్మిషన్ కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగిందని



కానీ అవి పరిశీలనలోనే ఉన్నాయని ఇప్పటివరకు ఎలాంటి పర్మిషన్ లేదని పర్మిషన్ లేకుండానే స్కూల్ ప్రారంభించడం పట్లపై అధికారుల ఆదేశం మేరకు సీజ్ చేశామన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు శ్రీ చైతన్యకు పంపించవద్దని పిల్లల భవిష్యత్తును కాపాడాలని వలిగొండలోనే జెడ్పిహెచ్ఎస్ లాంటి మెరుగైన పాఠశాలలు ఉన్నాయని ఆయన తెలిపారు.

# విద్యా వ్యాపారాన్ని అరికట్టాలి
# విద్య హక్కు చట్టం అమలు చేయాలి

-ఎస్ఎఫ్ఐ వలిగొండ
-శ్రీ చైతన్య పాఠశాల సీజ్



**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణంలో ఎలాంటి అనుమతులు లేకుండా అడ్మిషన్ చేస్తు పాఠశాల ప్రారంభించిన శ్రీ చైతన్యవిద్యాసంస్థలను మూసివేయలని ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడే రాజు జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజుమాట్లాడుతూ శ్రీ చైతన్య పేరు చెప్పి అమాయకతల్లిదండ్రులను మోసం చేసి వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తూ అడ్మిషన్లు ప్రారంభిస్తున్నారు. అడ్మిషన్ల కోసం బస్సులను అదేవిధంగా వాల్ రైటింగ్స్,రాస్తున్నారన్నారు,శ్రీ చైతన్య విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని గత 20 రోజుల క్రితమే జిల్లా విద్యాశాఖ అధికారి అదేవిధంగా మండల విద్యాశాఖ అధికారి దృష్టికి తీసుకువెళ్లి, వినతిపత్రం ఇవ్వడం జరిగింది,విద్య అనేది అంగట్లో సరుకుగా మారింది ఎలాంటి పర్మిషన్ తీసుకోకుండా ఇష్టానుసారంగా విద్యాసంస్థలను ప్రారంభించి అమాయక తల్లిదండ్రుల వద్ద లక్షల ఫీజులు తీసుకోవాలని చూస్తున్నరని,వెంటనే ఎస్ఎఫ్ఐ ధర్నా చేయగా మండల విద్యాధికారి ఎం ఈ ఓ స్పందించి చైతన్య స్కూలుకు వచ్చి పాఠశాలను సీజ్ చేయడం జరిగింది. ఇది ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితమే,ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి గుర్తింపు లేని పాఠశాలలను మూసివేయాలని అదేవిధంగా పర్మిషన్ లేని పాఠశాలలకు అడ్మిషన్లుతీసుకోకుండా తల్లిదండ్రులు పిల్లలు ముందుగా జాగ్రత్తలు తీసుకొని,ఇలాంటి విద్యాసంస్థలను పర్మిషన్ ఇవ్వకుండా చూడాల్సిందిగా, అదేవిధంగా ఇలాంటి విద్యాసంస్థలకు పర్మిషన్ ఇస్తే సామాన్య ప్రజల నుండి లక్షల్లో ఫీజులు వసూలు చేస్తారని,విద్యను వ్యాపారంగా చేసుకోవాలని చూస్తున్న ఈ శ్రీ చైతన్య విద్యాసంస్థలకు పర్మిషన్ ఇవ్వద్దని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మండల అధ్యక్షులు ఎండి,ఫర్దిన్ పట్టణ అధ్యక్షులు మైసొల్ల,నరేందర్ దుబ్బ,శివ, సాయి, యూసఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు:

-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జినుకల రమేష్



**తరంగాలు న్యూస్ /నర్సింహు ల పేట**
రాహుల్ గాంధీ తన కర్తవ్య దీక్షతో కార్య నిర్వహన దక్షతతో, నిరంతరం కాంగ్రెస్ పార్టీ కోసం దిశా నిర్దేశం చేస్తూ బలోపేతం చేస్తున్న భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు నర్సింహులపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు , ఎస్టీ సెల్ అధ్యక్షులు దస్రు నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్వాల శ్రీనివాస్, గోపాల్ రెడ్డి, ఎర్రనాగి రమేష్ మండల యూత్ అధ్యక్షులు చిర్ర సతీష్ , తోట సురేష్, ఉపేందర్ గ్రామ యూత్ అధ్యక్షులు కాస యాకయ్య ఎర్రనాగి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన

-మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు....



**తరంగాలు ప్రతినిధి/రాయపర్తి**
రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు రంగు కుమార్ తండ్రి రంగు సాయిలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం సాయిలు దశ దిన కర్మ కార్యక్రమంలో భాగంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమం లో రాయపర్తి జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోత్ జాజు నాయక్, పార్టీ నాయకులు పరుపాటి రవీందర్ రెడ్డి,బాషబోయిన సుధాకర్, సంకినేని ఎల్లస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి

-సంక్షేమ వసతి గృహాలలో వసతుల కల్పన పై అధికారులతో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**తరంగాలు న్యూస్/ మహబూబాబాద్**
సంక్షేమ వసతి గృహాలలో వసతుల కల్పన పై అధికారులతో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సమీక్ష నిర్వహించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం లోని తన చాంబర్ లో జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలలో వసతుల కల్పనపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హాస్టళ్లను అధికారులు తనిఖీ చేసి వసతి గృహాలలో ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థుల హాజరు శాతాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. హాస్టళ్లలో విద్యార్థులకు నిర్దేశించిన మెనూ మేరకు నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తుండడంతో పాటు వసతి గదులు, స్టడీ రూమ్‌లు, స్నానపు గదులు, ఎలక్ట్రిసిటీ, వానాకాలం కావున చుట్టుపక్కల పరిసరాల పరిశుభ్రతపై పర్యవేక్షించాలన్నారు. ఎటువంటి నిర్లక్ష్యం వహించకుండా అధికారులు క్రింది స్థాయి సిబ్బందితో పని చేయించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ట్రైబల్ వెల్ఫేర్ డి.డి ఎర్రయ్య, సి.పి.ఓ సుబ్బారావు,ఎస్.సి, బి.సి, మైనారిటీ డెవలప్మెంట్ అధికారులు బాలరాజు, నరసింహస్వామి, శ్రీనివాసరావు, ఆర్.సి.ఓ రాజ్యలక్ష్మి, డి.ఈ.ఓ రామారావు, జి.సి.జి.డి.ఓ విజయకుమారి, డి.సి.ఓ జయశ్రీ, అనిత పాల్గొన్నారు.

# పట్టణ ప్రగతి కూలీలకు తప్పని తిప్పలు

-పట్టణ ప్రగతి పని చేసి రెండు సంవత్సరాలు గడిచిన కూలీలకు డబ్బులు ఇవ్వని వైనం
-మంగళపల్లి నాగరాజు సామజిక కార్యకర్త





**తరంగాలు న్యూస్ తొర్రూరు....**
తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలో రెండు సంవత్సరాల క్రితం చేసిన పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా రోజువారీ కూలీలా డబ్బులు ఇవ్వడంలో కాంట్రాక్టర్, మున్సిపాలిటీ అధికారులు, పాలకవర్గం దొబూచులటలు. కాంట్రాక్టర్ని అడిగితే మున్సిపాలిటీ వాళ్లు నాకు ఇస్తలేరు మీరు వాళ్ళని అడగండి అనడం. మున్సిపాలిటీవాళ్ళను అడిగితే మాకు సంబంధం లేదు మీరు కాంట్రాక్టర్ ని అడగండి అంటున్నారు. ఎన్నిసార్లు మున్సిపాలిటీ కార్యాలయం చుట్టూ తిరిగిన అదే మాట. రెక్కడితే డొక్కాడని మాకు ఇలా చేయడం సరికాదు. గతంలో మున్సిపాలిటీ ముందు ఆందోళన చేసిన వాళ్ళ మమ్మల్ని పట్టించుకోవట్లేరు.



# గంజాయి కేసులో ఇద్దరు నిందితులకు పదేళ్లు జైలు శిక్ష

- గంజాయి కేసులో ఇద్దరు నిందితులకు పది సంవత్సరాల జైలు శిక్ష....
-ఒకేసారి నిందితులకు లక్ష రూపాయల జరిమాన, జరిమాన కట్టని యెడల అదనంగా మరో మూడు నెలల జైలు శిక్ష విధించిన ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర్ ప్రసాద్...
-జిల్లా చరిత్రలో అనతి కాలంలోనే జిల్లాలో సంచలన తీర్పులు ఇచ్చిన ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర్ ప్రసాద్.......



**తరంగాలు న్యూస్ మహబూబాబాద్...**
మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలో వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై అనుమానంగా కనిపించడంతో వారిని విచారించగా వారి వద్ద సుమారు పదిహేడు కేజీల వంద గ్రాములు గంజాయి స్వాధీనం చేసుకుని ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసముద్రం పోలీసులు పరిశీలించిన పిదప (%ఖీ×= చీ%:71/2022)కేసు నమోదు చేసి కోర్టులో దావా దాఖలు చేయగా మహబూబాబాద్ జిల్లా కోర్టు విచారణ అనంతరం మహబూబాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, కేసముద్రం మండలం బోణమంచ తండాకు చెందిన భూక్యా చంటి,వరంగల్ రూరల్ జిల్లా నెక్కొండ మండలం బొల్లికొండ తండాకు చెందిన గుగులోత్ నిజ్జు అనే ఇద్దరు నిందితులకు10 సంవత్సరాల జైలు శిక్ష లక్ష రూపాయల జరిమాన,జరిమాన కట్టని యెడల అదనంగా మరో మూడు నెలల జైలు శిక్ష విధించిన ప్రధాన న్యాయమూర్తి పసుపులేటి చంద్రశేఖర్ ప్రసాద్ శిక్ష విధించినట్లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్ చిలుక మారి వెంకటేశ్వర్లు,కోర్టు సంబంధిత అధికారులు తెలిపారు

# గుండెపోటుతో హోంగార్డు మృతి



**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:**
గుండెపోటుతో హోంగార్డు మృతి చెందిన ఘటన వర్ధన్నపేట మండలంలో బుధవారం చోటుచేసుకుంది. వర్ధన్నపేట పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన రాయపురం రాములు (54) హోంగార్డు గా వర్ధన్నపేట పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్నాడు. అయితే రోజువారి దినచర్యగా విధులు నిర్వర్తించి, ఇంటికి వచ్చిన తర్వాత వ్యవసాయ భూమి వద్దకు వెళ్లి వస్తానని కుటుంబ సభ్యులకు చెప్పి వెళ్లిపోయారు. కొద్దిసేపటి తర్వాత చరవాణి ద్వారా కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ గుండె నొప్పి వస్తుందని తెలుపుతూ కట్ర్యాల మల్లికార్జున స్వామి ఆర్చి వద్ద పడిపోయారు. సమాచారం తెలుసుకున్న తన కుమారుడు అనీల్ తన స్నేహితునితో కలిసి సంఘటన స్థలానికి చేరుకున్నారు. చికిత్స నిమిత్తం తన తండ్రిని రక్షించుకోవడానికి చేసిన ప్రయత్నంలో భాగంగా 108 సేవలను సంప్రదించారు. అంబులెన్స్ ద్వారా వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా రాములు అంతకుమునుపే ప్రాణాలు కోల్పోయారని వైద్యులు నిర్ధారించినట్లు ఫిర్యాదుల పేర్కొన్నారు. ఇట్టి విషయమై ఎవరిపై ఎలాంటి అనుమానాలు లేవని, గుండెపోటు కారణంగానే తన తండ్రి మృతి చెందారని వర్ధన్నపేట పోలీసులకు మృతుని కుమారుడు అనిల్ ఫిర్యాదు చేశాడు. మృతుని కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వర్ధన్నపేట పోలీసులు తెలిపారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI. TELTEL/2022/83463

# ముంపు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.**
**-చర్ల,దుమ్ముగూడెం మండలాల్లో పర్యటించిన కలెక్టర్.**



తరంగాలు /భద్రాద్రి ప్రతినిధి /
వర్షాకాలం నేపథ్యంలో జిల్లాలోని ముంపు ప్రాంతాలపై అధికారులు ప్రత్యేక దృష్టిని సారించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. ఏజెన్సీ మండలాలైన చర్ల, దుమ్ముగూడెం ప్రాంతాల్లో ఆయన బుధవారం విస్తృతంగా పర్యటించారు. చర్ల మండలంలో దండుపేట, రాళ్ల గూడెం గ్రామాల్లో పర్యటించి ఇరిగేషన్, రెవిన్యూ అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి ఏడాది వరదలు తాకిడి అధికంగా ఉంటున్న నేపథ్యంలో అధికారులు ఇప్పటి నుంచే అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ముంపు ప్రాంత గ్రామాలను గతంలో మాదిరిగా గుర్తించి వారికి సంబంధించిన పునరావాస కేంద్రాలను అప్పటికప్పుడు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. ప్రధానంగా ఏడు ముంపు మండలాల గ్రామాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. గతంలో ఎక్కడెక్కడ పునరావాస క్రేంద్రాలను ఏర్పాటు చేశారో అదే మాదిరిగా ఇప్పుడు కూడా గుర్తించాలన్నారు. అదేవిధంగా ముంపు ప్రాంత ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల దృష్టి సారించాలన్నారు. గోదావరి పరివాహక ప్రాంతంలో ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ ఉండాలని,వరదల సమయంలో ఉద్యోగులు ఎవరు అనుమతి లేకుండా ముందస్తు సెలవులు తీసుకోవద్దని తెలిపారు. గతంలో మాదిరిగానే సమన్వయంతో సమష్టిగా పనిచేసి వరదలను విజయవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధం ఉండాలని అన్నారు. ముంపు గ్రామాల నుంచి ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించే దగ్గర నుంచి వారికి కల్పించాల్సిన మౌలిక వసతుల వరకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడటమే ముఖ్యమన్నారు. వరదల సమయంలో ఎలాంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా చూడటమే అందరి లక్ష్యంగా పనిచేయాలని చెప్పారు. ఇప్పటినుంచే తగు ప్రణాళికలు రూపొందించుకుంటూ ముందుకు సాగాలని కోరారు. ఈ సందర్భంగా చర్ల మండలంలో దేవరపల్లి, దుమ్ముగూడెం మండలంలో పర్ణశాల ప్రభుత్వ పాఠశాలలను జిల్లా కలెక్టర్ జితేష్ పరిశీలించారు. అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనుల విషయంలో నిర్లక్ష్యం వహించకుండా త్వరితగతిన లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో బడి బయట ఉన్న పిల్లలను త్వరితగతిన గుర్తించి బడిలో చేర్పించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా సర్కారు కృషి చేస్తుందని, మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా అమ్మ ఆదర్శ పాఠశాలలను ఎంపిక చేసి అభివృద్ధికి బాటలు వేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్పీడీసీఎల్ జి ఎం , భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు,ఇరిగేషన్ కార్యనిర్వాహక ఇంజనీర్ రాంప్రసాద్, డి ఈ .జే తిరుపతి, అసిస్టెంట్ ఇంజనీర్ ఉపేందర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రాము,చర్ల మరియు దుమ్ముగూడెం తాసిల్దార్లు, ఎంపీడీవోలు, వ్యవసాధికారులుతదితరులు పాల్గొన్నారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**





తరంగాలు న్యూస్ /మహబూబాబాద్
బుధవారం కలెక్టర్ కార్యాలయం మీటింగ్ హాలులో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు తో కలిసి అధికారులు రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించేందుకు గాను జిల్లాలోని ఫర్టిలైజర్ షాపులను విస్తృతంగా తనిఖీ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విత్తనాల నాణ్యతను పరిశీలించడంతోపాటు విత్తన డీలర్ల లైసెన్స్‌లను జిల్లా, రెవెన్యూ స్థాయిలో ఏర్పాటు చేసిన టాస్కోఫోర్స్ బృందంతో తనిఖీ చేసి నివేదికలు ఎప్పటికప్పుడు అందజేయాలని అన్నారు. ఫర్టిలైజర్ దుకాణ యజమానులు రికార్డులను సక్రమంగా నిర్వహించే విధంగా, రైతులు కొన్న విత్తనాలకు, ఎరువులకు రశీదులు అందించే విధంగా షాపు యజమానులు చర్యలు తీసుకునేలా అధికారులు విచారణ చేయాలని,ఫర్టిలైజర్ షాపు యజమానులు ఎట్టి పరిస్థితుల్లో నకిలీ ఎరువులు, విత్తనాలు అమ్మకుండా కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు.విత్తన దుకాణాల్లో గడువు దాటిన బయో ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్, సీడ్స్ ప్యాకెట్లను గుర్తించి షాపు యజమానులపై కేసులు పెట్టాలని,ప్రస్తుతం వానాకాలం సీజన్ ప్రారంభమైనందున జిల్లాలోని మండలాల్లో ఉన్న ఫర్టిలైజర్ దుకాణాలాల్లో వరి, పత్తి, మిర్చి, మొక్కజొన్న, పల్లీ విత్తనాలు, డి.ఏ.పి, యూరియా, కాంప్లెక్స్ ఎరువుల స్టాక్ పొజిషన్ పై నివేదికలు మండల అధికారుల ద్వారా పంపాలని,ఎట్టి పరిస్థితుల్లో ఎరువుల కొరత లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎ. ఈ.ఓ లు క్లస్టర్ ల వారీగా విత్తన షాపులను తనిఖీ చేసి విత్తనాల స్టాక్, ఎరువుల లభ్యతపై, పూర్తి నివేదికలను మండల వ్యవసాయ అధికారుల ద్వారా అందజేయాలని, రైతులకు కాలానుగుణంగా ఎటువంటి పంటలు వేస్తే లాభాలు పొందుతారో అవగాహన కల్పించాలని అదేవిధంగా పీఎం కిసాన్ లబ్ధిదారుల ఈ కె వైసీ డాటాను పూర్తి చేయాలని, రైతు భీమాలో డెత్ రికార్డు, అందుకు సంబంధించిన పత్రాల ను అప్డేట్ చేసి పూర్తి చేయాలని ఏ.ఈ.ఓ లను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎ. డి లు వివిధ మండలాల అగ్రికల్చర్ అధికారులు, అగ్రికల్చర్ విస్తరణ అధికారులు పాల్గొన్నారు.

# గంజాయి అక్రమ రవాణాను సమర్థవంతంగా అరికడుతున్న జిల్లా పోలీసులు




తరంగాలు /భద్రాద్రి ప్రతిండి /
గంజాయి రవాణా చేస్తూ పట్టుబడిన వారిపై కఠిన చర్యలు తప్పవు : ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస గంజాయి అక్రమ రవాణాను నిరోధించేందుకు జిల్లాలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి రవాణాకు పాల్పడుతున్న వ్యక్తులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఈ రోజు ఒక ప్రకటనను వెల్లడించారు.టాస్క్ ఫోర్స్ పోలీసుల ప్రత్యేక నిఘాతో గంజాయి రవాణాను సమర్థవంతంగా అడ్డుకోవడం జరుగుతుందని అన్నారు.ఈ రోజు జిల్లాలోని రెండు పోలీస్ స్టేషన్ల పరిధిలో గంజాయి రవాణా చేస్తున్న వారిని పట్టుకుని భారీగా గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు పాల్వంచ పట్టణంలోని GCC గొడౌన్ ఎదురుగా సాయంత్రం 4 గంటల సమయంలో పాల్వంచ ఎస్సై-2 రాఘవ తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు చేస్తుండగా ఒక మారుతి బలెనో TS10CDT/R 9062 అను నంబరు గల కారులో తరలిస్తున్న 202 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగింది.దీని విలువ సుమారుగా రూ.50,55,000/-లు ఉంటుంది. ఇట్టి గంజాయిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం,డొంకరాయి అటవీ ప్రాంతం నుండి మెగావత్ జైపాల్, S/o . లక్య,34%ఎతీం%,,మోమిన్ పేట మండల్,వికారాబాద్ జిల్లా అను వ్యక్తి 100 ప్యాకెట్ల నిషేధిత గంజాయిని కారులో తరలిస్తూ పోలీసులకు పట్టుబడ్డాడు. టేకులపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకట్యా తండా వద్ద ఎస్సై సైదా రవుఫ్ తన సిబ్బందితో వాహన తనిఖీలు చేస్తుండగా ఒక మారుతి బ్రెజా %ట+%03 0141లో కామారెడ్డి జిల్లాకు చెందిన ఇద్దరు వ్యక్తులు పెనుగొండ వెంకట రాజు మరియు బోదాసు తిరుపతిలు 79 ప్యాకెట్లలో 158 కేజీల గంజాయిని ఒరిస్సా రాష్ట్రం మల్కాన్ గిరి ప్రాంతం నుండి మహారాష్ట్ర,షోలాపూర్ నకు తరలిస్తుండగా పట్టుకోవడం జరిగింది.దీని విలువ సుమారుగా రూ.39,50,000/- ఉంటుంది. ఈ రోజు ఇట్టి రెండు ఘటనలలో సుమారుగా రూ.90,00,000/-(తొంభై లక్షలు) విలువ గల 360 కేజీల నిషేధిత గంజాయిని స్వాదీనం చేసుకుని రవాణాకు ఉపయోగించిన వాహనాలను సీజ్ చేసి అట్టి వ్యక్తులను అరెస్టు చేసి జైలుకు పంపడమైనది.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు....

**-కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపిన...**
**-గ్రామపార్టీ అధ్యక్షుడు మాదూరి మల్లేష్...**






తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట
వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు,టీపీసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్ ఆదేశాల మేరకు పంతిని గ్రామపార్టీ అధ్యక్షుడు మాదూరి మల్లేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఐనవోలు మండలం పంతిని గ్రామంలో ఘనంగా నిర్వహించారు. గ్రామపార్టీ అధ్యక్షుడు మాదూరి మల్లేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి కేకు కటింగ్ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు,కార్యకర్తలు, అభిమానులు ,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యుల బీర్ల అయిలయ్య పర్యటన షెడ్యూల్

తరంగాలు,ఆలేరు ఆర్సీ :
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య నేడు పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనబోతున్నారు. ఆత్మకూరు(ఎం)మండల కేంద్రం ట్రాన్స్ఫార్మర్ ఓపెనింగ్ ఉదయం11-00గంటలకు, పల్లేర్ల గ్రామంలో వాటర్ ఫిల్టర్ ప్రారంభోత్సవం మధ్యాహ్నం 12-00 గంటలకు,కొరటికల్ గ్రామంలోని శివాలయం నిర్మాణం శంఖుస్థాపన కార్యక్రమం మధ్యాహ్నం 01-00.గంటకు, పోతిరెడ్డి పల్లి గ్రామంలో వాటర్ ఫిల్టర్ ప్రారంభోత్సవం మధ్యాహ్నం 01-30 గంటలకు ఉంటుంది. మండల ప్రజా ప్రతినిధులు, కాంగ్రెసు పార్టీ నాయకులు, యువజన, ఎన్ఎస్యూఐ, మహిళ కాంగ్రెసు పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల కాంగ్రెసు పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు ముద్దసాని సిద్దయ్య గౌడ్ పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



తరంగాలు,వనపర్తి
కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ పుట్టినరోజు సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో కేకును కోసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేకును కోసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మాజీ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, పట్టణ ప్రముఖ వైద్యులు పగిడాల శ్రీనివాస్, వనపర్తి పట్టణ కౌన్సిలర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# నూతన ఎంపీడీఓ ను సన్మానించిన ఎంపీపీ అనిత విజయ్

**-అమనగల్లు నూతన ఎంపీడీవో గా మాధురి**

తరంగాలు,-ఆమనగల్లు
అమనగల్లు మండల నూతన ఎంపీడీఓ గా బుధవారం బాధ్యతలు స్వీకరించిన మాధురి ని మండల ఎంపీపీ అనితవిజయ్ శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎంపీపీ అనితవిజయ్ మాట్లాడుతూ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందించేలా కృషి చేస్తూ, మండల అభివృద్ధి కోసం సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ పంచాయతీ అధికారి శ్రీలత.పంచాయతీ రాజ్ ఎఈ కృష్ణయ్య.సీనియర్ అసిస్టెంట్ కుమార్.కంప్యూటర్ ఆపరేటర్ రాకేష్. అటెండర్ నర్సింహా. తదితరులు పాల్గొన్నారు

# బిజెపి ప్రభుత్వానికి చుక్కలు చూపించిన గొప్ప నాయకుడు రాహుల్ గాంధీ

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు...

-కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపిన....
-తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్....






**తరంగాలు ప్రతినిధి/వరంగల్**

వర్దన్నపేట నియోజకవర్గం 56 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంకా హరిబాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ 54 వ జన్మదిన వేడుకలను గోపాల్ పూర్ లోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జంక్షన్ వద్ద ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్ హాజరైనారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేసి రాహుల్ గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింత రమేష్ గౌడ్, వడ్లకొండ రమేష్ గౌడ్, గోపాల్ పూర్ మాజీ సర్పంచ్ దూలం సదానందం గౌడ్, దూలం పరమేష్ గౌడ్, రుద్రోజు మణింద్రనాథ్, చిలువేరు శ్యామ్, పింగిలి అశోక్ రెడ్డి,తుపాకుల దశరథం, నలుబల దామోదర్, యూత్ నాయకులు బూర్ల శ్రీను, మోరె అనిల్, పల్లకొండ విజయ్ సూర్య, భూక్యా రామకృష్ణ, ఇమ్మడి సుందర్, ఇమ్మడి రాజీవ్, దేవునూరి కిషోర్, చిట్యాల విజయ్, దుర్గేష్,భూక్యా రవి తదితరులు పాల్గొన్నారు.

-ఘనంగా ఇల్లందలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు..








**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట**

జోడో యాత్ర ద్వారా దేశ ప్రజలను ఒకటి చేసి,బిజెపి ప్రభుత్వానికి చుక్కలు చూపించిన గొప్ప నాయకుడు రాహుల్ గాంధీ అని వర్ధన్నపేట మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్ అన్నారు.బుధవారం వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఇల్లంద గ్రామంలోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమానికి వర్ధన్నపేట మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్, మరుపట్ల సాయికుమార్ ముఖ్య అతిథులుగా హాజరై కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు.అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎద్దు సత్యనారాయణ, పోశాల వెంకన్న గౌడ్ మాట్లాడుతూ దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన ప్రజా నాయకుడు రాహుల్ గాంధీ అని,దేశ ఐక్యత కోసం తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా సుమారు నాలుగువేల కిలోమీటర్ల పాదయాత్ర చేసి దేశ భవిష్యత్తును మార్చి యువతను సరైన దిశలో మళ్లించిన ఘనత రాహుల్ గాంధీకే దక్కుతుందని కొనియాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పీఎం కిసాన్ డబ్బులు విడుదల చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు.కానీ 2019వరకు పాస్ బుక్కులు ఉన్న వారికి మాత్రమే డబ్బులు జమ చేస్తూ 5సంవత్సరాలుగా కొత్త పాస్ బుక్కు లు చేయించుకున్న వారికి పంగ నామాలు పెట్టారని అన్నారు. నిజంగా ప్రధాని మోడీకి రైతులపై ప్రేమ ఉంటే పాసుబుక్కు కలిగిన ప్రతి ఒక్క రైతుకు డబ్బులు జమచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుంటి కుమారస్వామి, గడ్డం సమ్మయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లెపాక సమ్మయ్య, మండల పార్టీ మాజీ అధ్యక్షులు బర్ల బాబు, మరుపట్ల సాయి కుమార్ , మైదం బుచ్చిమల్లు, ఎద్దు రాజు, సమ్మెట రాజు, లెల్లెల యాకకదర్శనం మల్లెపాక సాయిలు, ఇద్దయ్య, రంగు సంతోష్, జోగుల పరుశరాములు, ఏలియా, తాటికాయల రాములు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కొండగట్టు అంజన్న ను దర్శించుకున్న కేంద్ర మంత్రి బండి సంజయ్





-స్వాగతం పలికిన అధికారులు, కార్యకర్తలు

**జగిత్యాల ప్రతినిధి, -తరంగాలు**

జగిత్యాల జిల్లా మల్యాల మండలంలో ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామిని బుధవారం కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ దర్శించుకున్నారు.కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొదటిసారిగా కరీంనగర్ వచ్చిన మంత్రి సంజయ్ కొండగట్టు అంజన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు ఆలయ అర్చకులు, అధికారులు మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో అర్చకులు మంత్రి సంజయ్ కుమార్ గోత్రణామాధులతో అర్చనలు చేసి ఆశీర్వదించారు ఎన్నికల ముందు కట్టిన ముడుపును విప్పిన మంత్రి అనంతరం మొక్కులు చెల్లించుకున్నారు. ఆయన వెంట పలువురు ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు కాగా తొలిసారిగా జిల్లా కేంద్రానికి వచ్చిన బండి సంజయ్ కి వారి అభిమానులు పార్టీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

## హెూమియోపతి హాస్పిటల్ సమస్యలపై స్పందించిన కార్పొరేటర్



**ఎల్బీనగర్ -తరంగాలు**

బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని కాలనీ హెూమియోపతి హాస్పిటల్లో చెత్తాచెదారాలు మరియు చెట్ల కొమ్మలు ఎక్కడికక్కడ పేరుకుపోయి వచ్చే ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి కి హెూమియోపతి హాస్పిటల్ డాక్టర్ నర్మద సమాచారం ఇవ్వడంతో స్పందించిన కార్పొరేటర్ హెూమియోపతి హాస్పిటల్ను సందర్శించి వెంటనే సంబంధిత సిబ్బందితో శుభ్రం చేయించడం జరుగుతుంది మరియు తరచూ శుభ్రపరిచే విధంగ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జైపాల్ రెడ్డి, జిహెచ్ఎంసి ఏఈ నరేంద్ర తేజ,జిహెచ్ఎంసి ఎస్ఎస్ అజీమ్ ఉద్దీన్, జవాన్ రామచందర్, వర్క్ ఇన్స్పెక్టర్ సంజీవరెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసి ఎల్బీనగర్ జోన్ జోనల్ కమిషనర్ కు వినతి పత్రం ఇస్తూ సమస్యను తెలియజేసిన

-గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి




**ఎల్బీనగర్ -తరంగాలు**

గడ్డిఅన్నారం డివిజన్లోని పి & టి కాలనీ హుస్సేన్ మటన్ షాప్ నుండి లలిత నగర్ సాయి బాబా ఆలయం వరకు CRMP పరిధిలోకి వచ్చే రహదారి అధ్వాన్నంగా ఉందని గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి జిహెచ్ఎంసి ఎల్బీనగర్ జోన్ జోనల్ కమిషనర్ శ్రీమతి పంకజ ని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం ఇస్తూ సమస్యను వివరించారు... ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రేమ్ మాట్లాడుతూ: CRMP చేయబడుతున్నాయని తెలిపారు. నివాసితులు గతసారి సుదీర్ఘ వర్షాలను ఎదుర్కొన్నారు మరియు ఫలితంగా, రోడ్లు గుంతల మెష్గా మారాయి అంటూ వివరించారు. వివిధ బిజీ రోడ్లను కలిపే ప్రధాన రహదారి ఇది అని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అందువల్ల, ఈ మార్గంలో సురక్షితంగా ప్రయాణించడానికి, ప్రజలు నెమ్మదిగా డ్రైవ్ చేస్తారు. ఇది వారు తమ గమ్యస్థానాన్ని ఆలస్యంగా చేరుకోవడమే కాకుండా, ముఖ్యంగా ఆఫీసు లేదా పాఠశాలకు చేరుకోవడమే కాకుండా ట్రాఫిక్ మొత్తం వేగాన్ని కూడా తగ్గిస్తుంది. దీంతో నిర్ణీత సమయంలో గమ్య స్థానానికి చేరుకోవాల్సిన ప్రజల ఆందోళన మరింత పెరిగింది. ఈ అధ్వాన్నమైన రహదారి గుండా ప్రయాణించే వారి శారీరక ఆరోగ్యం దెబ్బతింటుంది. ఈ రహదారి కోసం ఇప్పటికే ఇంజనీరింగ్ అధికారులకు విన్నవించుకున్నా వారు పట్టించుకోలేదు. కాబట్టి, ఈ తీవ్రమైన సమస్యను దయతో పరిశీలించి, పౌరుల శ్రేయస్సు కోసం వెంటనే పరిష్కరించాలని నేను మిమ్మల్ని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను...

## జగిత్యాలలో రాహుల్ గాంధీ బర్త్ డే వేడుకలు



**జగిత్యాల ప్రతినిధి, తరంగాలు**

కాంగ్రెసు అగ్రనేత, మాజీ ఏఐసిసి అధ్యక్షులు, ఎంపీ రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జగిత్యాల లో ఘనంగా జరిగాయి. మహిళా కాంగ్రెసు జిల్లా అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, పట్టణ కాంగ్రెసు అద్యక్షులు కొత్త మోహన్ ల ఆధ్వర్యంలో కాంగ్రెసు పార్టీ నాయకులు బుధవారం ఇందిరా భవన్ లో రాహుల్ గాంధీ పేరిట కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దేవేందర్ రెడ్డి, బండ శంకర్, చందా రాధకిషన్,అడువాల లక్ష్మణ్ , నక్క జీవన్, ముస్కు దామోదర్ రెడ్డి,గుంటి జగదీశ్వర్, బొల్లి శేఖర్, చిట్ల అంజన్న, మహంకాళి రాజన్న, జంగిలి చంద్రమౌళి, ఎలిగేటి నర్సయ్య, ముద్దమల్ల ప్రభాకర్, ఎన్నం మదూకర్ రెడ్డి,మున్నా, ప్రకాష్, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# కల్కి కథ రాయడానికి ఐదేళ్లు పట్టింది

## దర్శకుడు నాగ్ అశ్విన్ వీడియో సందేశం

భారతీయులకే కాదు... ప్రపంచంలోని అందరికీ సంబంధించిన కథలా 'కల్కి 2898 ఎ.డి' ఉంటుందని దర్శకుడు నాగ్ అశ్విన్ అన్నారు. మన పురాణాలతో ముడిపడిన ఈ సైన్స్ ఫిక్షన్ చిత్రాన్ని చూసి ప్రేక్షకులు ఎలా స్పందిస్తారో అని ఆత్రుతగా ఎదురు చూస్తున్నట్టు చెప్పారు. ప్రభాస్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న చిత్రమే 'కల్కి 2898 ఎ.డి'. దీపికా పదుకొణె కథానాయిక. అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్ కీలక పాత్రలు పోషించారు. వైజయంతీ మూవీస్ పతాకంపై సి.అశ్వనీదత్ నిర్మించారు. ఈ నెల 27న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఈ కథా నేపథ్యాన్ని ఓ ప్రత్యేకమైన వీడియో ద్వారా పరిచయం చేశారు నాగ్ అశ్విన్. 'చిన్నప్పటి నుంచీ పౌరాణిక చిత్రాలంటే ఎంతో ఇష్టం. 'పాతాళ భైరవి', 'భైరవద్వీపం', 'ఆదిత్య 369'... ఇలా ప్రతి సినిమా విభిన్నమైనదే. హాలీవుడ్ నుంచి వచ్చిన 'స్టార్ వార్స్' చూసినప్పుడు కూడా 'చాలా బాగున్నాయి కానీ, ఇవి మన కథలు కావా? ఎప్పుడూ పాశ్చాత్య దేశాల నేపథ్యంలోనే జరగాలా?' అనిపించేది. మన పురాణాల్లో చదివిన గొప్ప యుద్ధం అంటే మహాభారతం. పెద్ద సంఖ్యలో గొప్ప పాత్రలు ఉంటాయి. కృష్ణావతారంతో అది ముగుస్తుంది. అక్కడి నుంచి కలియుగంలోకి ప్రవేశించినప్పుడు ఈ కథ ఇంకెలా వెళుతుందనే సృజనాత్మక ఊహతో ఈ కథ రాశా. కృష్ణుడి అవతారం తర్వాత దశావతారం కల్కి. కలియుగంలో ఎలా జరగబోతోంది, ఎలా జరగొచ్చు అనేది ఇందులో చూపించాం. మనం చదివిన పురాణాలన్నింటికీ ఇదొక అంతిమ ఘట్టంలా ఉంటుంది. కలి అనే పాత్ర ప్రతి యుగంలోనూ ఉంటుంది. ఒక యుగంలో రావణుడిలా, మరో యుగంలో దుర్యోధనుడిలా.. ఇలా ఒకొక్క చోట ఒక్కో రూపం తీసుకుంటే, కలియుగానికి వచ్చేసరికి అది చివరి రూపం అనుకుంటే, అతనితో పోరాటం ఎలా ఉంటుందనే ఆలోచనతో ఈ కథ రాస్తూ వచ్చేసరికి ఐదేళ్లు పట్టింది' అంటూ ఆ వీడియోలో చెప్పుకొచ్చారు నాగ్ అశ్విన్.



# తెల్లవారుజామున అదే పని...

## శృతిహాసన్ ఫన్నీ పోస్ట్

గతేడాది సలార్ సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చింది శ్రుతిహాసన్. ఈ మూవీలో ఆద్య పాత్రలో కనిపించింది. ప్రస్తుతం సినిమాలు, షూటింగ్స్ అంటూ తెగ బిజీగా ఉంటుంది. అలాగే సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఖాళీ సమయం దొరికితే చాలు నెట్టింట అభిమానులతో ముచ్చటిస్తుంది. లేదంటే ఫన్నీ డాన్స్ రీల్స్, లేదా మీమ్స్ షేర్ చేస్తుంటుంది. తాజాగా ఓ ఫన్నీ మీమ్ షేర్ చేసింది శ్రుతి హాసన్. తెల్లవారుజామున మూడు గంటలకు అందరూ పడుకుంటే తాను మాత్రం రీల్స్, మీమ్స్ అన్ని తన స్నేహితురాలికి షేర్ చేస్తుంటాను అని వచ్చిన ఓ మీమ్ ను శ్రుతి హాసన్ షేర్ చేసింది. ప్రస్తుతం ఈ హీరోయిన్ చేసిన పోస్ట్ వైరలవుతుండగా.. ఫన్నీ కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్.ఇదిలా ఉంటే.. కొద్ది రోజుల క్రితం శ్రుతి హాసన్ పర్సనల్ లైఫ్ గురించి నిత్యం ఏదోక వార్త నెట్టింట హల్చల్ చేసిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా తన బాయ్ ఫ్రెండ్ శంతను హజారికతో శ్రుతి హాసన్ విడిపోయిందని.. వీరిద్దరికి బ్రేకప్ జరిగినట్లు తెలుస్తోంది. అయితే తమ బ్రేకప్ గురించి ఇద్దరూ ఎక్కడా అధికారికంగా ప్రకటించలేదు. కానీ ఎప్పుడూ కలిసి కనిపించే వీరు ఇప్పుడు విడి విడిగా కనిపిస్తున్నారు. ఇటీవల అభిమానులతో నెట్టింట చిట్ చాట్ చేసిన శ్రుతి హాసన్ బ్రేకప్ గురించి నేరుగా స్పందించకుండా సింగిల్ అంటూ చెప్పేసింది. ప్రస్తుతం తాను సింగిల్ అని.. ఇలాగే హ్యాపీగా ఉందని.. మింగిల్ అవ్వడానికి రెడీగా లేను అన్నట్లు తెలిపింది. దీంతో శ్రుతిహాసన్, శంతను హజారిక బ్రేకప్ రూమర్స్ పై క్లారిటీ వచ్చేసింది.

# ఈ రైటర్‌తో రిలేషన్‌షిప్‌లో శ్రద్ధాకపూర్..

## క్లారిటీ ఇచ్చేసినట్టేనా..?



తెలుగులో కూడా మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న బాలీవుడ్ భామల్లో ఒకరు శ్రద్ధాకపూర్ సాహో సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పిన ఈ భామ నెట్టింట ఏదో ఒక అప్‌డేట్‌తో క్యూరియాసిటీ పెంచేస్తుంది. తాజాగా శ్రద్ధాకపూర్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. శ్రద్ధాకపూర్ రైటర్ రాహుల్ మోడీ తో రిలేషన్‌షిప్‌లో ఉందా..? అంటే తాజా పోస్ట్ ఒకటి అవుననే అంటోంది. ఈ ఇద్దరు పలు పార్టీలో కలిసి కనిపించడం, శ్రద్ధాకపూర్ అక్షరంతో ఉన్న లాకెట్‌ను ధరించడంతో ఇప్పటికే రిలేషన్‌షిప్‌లో ఉన్నారంటూ వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. తాజాగా రాహుల్ మోడీతో క్లోజప్ యాంగిల్‌లో దిగిన సెల్ఫీని ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో పోస్ట్ చేసిన శ్రద్ధాకపూర్.. నా మనస్సును హత్తుకో.. కానీ నన్ను నిద్రపోనివ్వు.. అంటూ క్యాప్షన్ ఇచ్చింది. శ్రద్ధాకపూర్ తాను రాహుల్ మోడీతో రిలేషన్‌షిప్‌లో ఉన్నానని దాదాపు క్లారిటీ ఇచ్చేసిందంటూ తెగ చర్చించుకుంటున్నారు నెటిజన్లు. శ్రద్ధాకపూర్ నటించిన కు రైటర్‌గా పనిచేశాడు రాహుల్ మోడీ. ఈ మూవీ టైంలోనే ఇద్దరి మధ్య ప్రేమ చిగురించిందని బీటౌన్ సర్కిల్ టాక్. రాహుల్ మోడీ మరో రెండు సినిమాలకు కూడా రైటర్‌గా పనిచేశాడు. శ్రద్ధాకపూర్ నటించిన స్త్రీ 2 ఇండిపెండెన్స్ డే కానుకగా విడుదల కానుంది.



# వార్ 2 కోసం లేటెస్ట్ టెక్నాలజీ..

## నెక్స్ట్ లెవెల్ లో ప్లాన్ చేస్తున్న డైరెక్టర్

అటు ఇటు ఇటు అని ఎటోవైపు చూడటం లేదు తారక్. ఫుల్ ఫోకస్‌గా పనిచేస్తున్నారు. ఇప్పుడున్న సిట్యువేషన్‌లో ఫోకస్‌గా ఉండటం ఎంత ఇంపార్టెంటో తనకు తెలుసని అంటున్నారు. అందుకే చకచకా దేవర పనులను చక్కబెట్టేస్తున్నారు. నెక్స్ట్ వార్ సీక్వెల్ సెట్స్ లో ఉండాలంటే ఈ మాత్రం కాన్‌సెన్‌ట్రేషన్ ఉండాల్సిందేనని అంటున్నారు జనాలు ప్రజెంట్ దేవర షూటింగ్‌లో బిజీగా ఉన్న తారక్ ఆ తరువాత చేయబోయే సినిమాల విషయంలోనూ క్లారిటీగా ఉన్నారు. దేవర పార్ట్ 1 వర్క్ ఫినిష్ అయిన వెంటనే వార్ 2 సెట్‌లోకి రీఎంట్రీ ఇస్తారు జూనియర్. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా షూటింగ్ ఆల్రెడీ మొదలైంది. ఇప్పటికే ఫారిన్ షెడ్యూల్ కూడా పూర్తి చేసిన అయాన్, ముంబైలో తారక్, హృతిక్ పై కొన్ని సీన్స్ చిత్రీకరించారు. నెక్స్ట్ షెడ్యూల్‌ని స్పెషల్‌గా ప్లాన్ చేస్తున్నారట అయాన్. ఇద్దరు హీరోల డేట్స్ ఒకేసారి దొరికే పరిస్థితి లేనప్పుడు మాత్రం టెక్నాలజీ మీద ఆధారపడుతున్నారు దర్శకుడు అయాన్ ముఖర్జీ. ఏ హీరో డేట్స్ దొరికినప్పుడు వాళ్ల సీన్స్‌ను షూట్ చేసేలా ప్లాన్ చేస్తున్నారు. కాంబినేషన్ సీన్స్, యాక్షన్ ఎపిసోడ్స్ కోసం ఇద్దరు హీరోలకు బాడీ డబుల్స్‌ను సిద్ధం చేస్తున్నారు. ముందు డూప్‌లతో షూటింగ్ చేసేసి తరువాత ఫేస్ స్వాపింగ్ టెక్నాలజీ ద్వారా ఆ ప్లేస్‌లో హీరోలను చూపించేలా ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే చాలా సినిమాలో ఈ టెక్నాలజీ వాడినా... పూర్తి స్థాయిలో ఇదే టెక్నాలజీ మీద డిపెండ్ కాలేదు. కానీ వార్ 2 విషయంలో పూర్తి స్థాయిలో ఈ టెక్నాలజీ వాడుతున్నారట మేకర్స్

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**